వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల
ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెట్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

మీ లక్ష్మీ దీపపు ఒత్తులు
కార్తీక దామోదర స్వామి కొరకు
ఆర్డర్ చేయండి
నేరుగా మీ ఇంటికే అందించ
బడతాయి
పువ్వు ఒత్తులు..కాడ
ఒత్తులు..365
ఒత్తులు..కమలం ఒత్తులు
9248547596 శశింకోట
Speed Post and APSRTC
DOOR DELIVERY....48 to
72 hours లో

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 37 విశాఖపట్నం, 12 నవంబరు 2022 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

సింహాచలంలో గో సంరక్షణకు 16లక్షలు విరాళం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ శ్రీ శారదాపీఠంను సందర్శించిన సింహాచలం దేవస్థానం ట్రస్టీలు. పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహా స్వామి వారి ఆశీస్సులు అందుకున్న ట్రస్టీలు. గోశాలలో స్వంత నిధులతో గో సంరక్షణార్థం షెడ్ నిర్మాణానికి 16 లక్షలు రూపాయలు వితరణ చేసిన ట్రస్టీ సంపంగి శ్రీనివాసరావుకు మంగళా శాసనాలు అందచేసిన స్వామీజీ. పలు అభివృద్ధి కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేసిన స్వామీజీ. ఆలయంలో స్వామి వారి కైంకర్యాలు సమర్పించే విషయంలో ఆగమశాస్త్రం ప్రకారం తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించిన స్వామీజీ. సింహగిరి కొండ చుట్టూ మాస్టర్ ప్లాన్ పై అవగాహన చేసుకోవాలని దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న పనులపై అత్యంత శ్రద్ధ వహించాలని సూచించిన పీఠాధిపతులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ట్రస్టీలు వారణాసి దినేష్ రాజ్ ,శ్రీదేవి వర్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

రుషికొండపై గెస్ట్ హౌస్ నిర్మాణం.. జోక్యం చేసుకోలేమన్న సుప్రీం

రుషికొండపై హైకోర్టులో విచారణ జరుగుతున్నందున ఈ దశలో జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు వెల్లడించింది. ప్రభుత్వ చర్యలపై అభ్యంతరాలుంటే హైకోర్టును ఆశ్రయించాలని పిటీషనర్ ఎంపీ రఘురామకు సుప్రీం ధర్మాసనం సూచించింది. హైకోర్టు ఇప్పటికే మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చినందున అక్కడ విచారణ పూర్తయిన తరువాతే సుప్రీంకోర్టును ఆశ్రయించాలని ధర్మాసనం తెలిపింది. పర్యావరణ

(మిగతా 2లో)

రాజీవ్ గాంధీ హంతకుల విడుదలకు ఆదేశాలు

న్యూఢిల్లీ: 1991లో తమిళనాడులోని శ్రీపెరంబుదూరులో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని మానవబాంబుతో హత్య చేసిన కేసులో మూడు దశబ్దాలుగా జైళ్లలో మగ్గుతున్న ఆరుగురు హంతకులకు విముక్తి లభించింది. ఈ కేసులో కీలక నిందితురాలైన నళినితో పాటు మరో ఐదుగురిని విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఇవాళ ఆదేశాలు జారీ చేసింది.

అంతకుముందు కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ ఆరుగురిని విడుదల చేసేందుకు ఏలుగా తమిళనాడు ప్రభుత్వం పంపిన ప్రతిపాదనను 2018లోనే గవర్నర్ ఆమోదించారు. అయినా కేంద్రం అభ్యంతరాలతో వీరు విడుదల కాలేదు. ఈ నేపథ్యంలో ఆరుగురు దోషులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. ఇప్పటికే సుదీర్ఘ కాలం శిక్ష అనుభవించడం, తమిళనాడు ప్రభుత్వం, గవర్నర్ అభిప్రాయాల్ని పరిగణనలోకి తీసుకుని వీరిని విడుదల చేయాలని ఇవాళ ఆదేశాలు ఇచ్చింది.

ఈ ఏడాది మే నెలలో సుప్రీంకోర్టు ఈ కేసులో మరో నిందితుడైన పెరరివాలన్ ను తమ అత్యున్నత అధికారాన్ని ఉపయోగించి విడుదలకు ఆదేశించింది. అనంతరం మిగతా నిందితులు కూడా తమను కూడా విడుదల చేయాలని సుప్రీంకోర్టును కోరారు. ఈ కేసును విచారించిన సుప్రీంకోర్టు.. నళినీ శ్రీధరన్ తో పాటు శ్రీహరన్, శాంతన్, మురుగన్, రాబర్ట్ పయాస్, ఆర్పీ రవిచంద్రన్ ను విడుదల చేయాలని ఇవాళ ఆదేశాలు ఇచ్చింది. వాస్తవానికి

(మిగతా 2లో)

నవంబర్ 15 నాటికి800 కోట్లకు చేరనున్న ప్రపంచ జనాభా

న్యూఢిల్లీ: ప్రపంచ జనాభా మరో నాలుగు రోజుల్లో 800 కోట్లకు చేరనుంది. ఈ నెల 15 నాటికి ప్రపంచంలోని మొత్తం జనాభా 8 బిలియన్లకు చేరుతుందని ఐక్యరాజ్య సమితి నివేదిక పేర్కొన్నది. ఇది 1950తో పోలిస్తే మూడు రెట్లు అధికమని తెలిపింది. 2030 నాటికి ఈ సంఖ్య సుమారు 850 కోట్లకు పెరుగుతుందని అంచనావేసింది. కాగా, మరో ఏడాదిలో ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ అవతరించనుందని పేర్కొన్నది. 2023లో చైనాను భారత్ అధిగమిస్తుందని వెల్లడించింది.ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వరల్డ్ పాపులేషన్ ప్రాస్పెక్ట్స్-2022 పేరుతో ఈ ఏడాది జులై 11న ఐక్యరాజ్యసమితి నివేదిక విడుదల చేసింది. నవంబర్ 15 నాటికి ప్రపంచ మొత్తం జనాభా 800 కోట్లకు చేరుకుంటుందని పేర్కొన్న విషయం తెలిసిందే. 2020లో జనాభా పెరుగుదల ఒక శాతం కంటే తక్కువగా నమోదయిందని అందులో తెలిపింది. 1950 తర్వాత ఇలా జరగడం ఇదే మొదటిసారని పేర్కొన్నది.ఇక ప్రపంచ జనాభా 2030లో 8.5 బిలియన్లకు చేరుకుంటుందని వెల్లడించింది. 2050 నాటికి ఈ సంఖ్య 9.7 బిలియన్లకు, 2080లో 10.4 బిలియన్లు, 2100 నాటికి11.2 బిలియన్లు దాటుతుందని అంచనా వేసింది. కాగా, వచ్చే 30 ఏండ్లలో ప్రపంచ జనాభా వృద్ధి రేటులో 50 శాతానికిపైగా కేవలం 8 దేశాల్లోనే సంభవిస్తుందని నివేదిక వెల్లడించింది. కాంగో, ఈజిప్ట్, ఇథియోపియా, భారత్, నైజీరియా, పాకిస్థాన్, ఫిలిప్పీన్స్, టాంజానియా దేశాల్లోనే ఈ అధిక జనాభా రేటు ఉంటుందని చెప్పింది.

డీసీఏకి ఎంపికైన వరలక్ష్మి

క్రికెట్‌లో సత్తా చాటుతున్న విశాఖ బాలిక

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రతిష్టాత్మక డీసీఏ క్రికెట్ అసోసియేషన్ లో శిక్షణకు విశాఖ బాలిక మరుపిళ్లి వరలక్ష్మి ఎంపికైంది. అండర్ 14 విభాగం లో ప్రతిభ చాటుతున్న వరలక్ష్మి గతంలో నేషనల్ క్రికెట్ అకాడమీ లో శిక్షణకు ఎంపికైనప్పటికీ కరోనా కారణంగా పాల్గొనలేక పోయింది. ఇటీవలే జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 14 క్రికెట్ సెలెక్షన్ లో వరలక్ష్మి ప్రతిభ ను చూసి ప్రతిష్టాత్మక డీసీఏ క్రికెట్ అసోసియేషన్ లో శిక్షణకు ఎంపిక చేశారు.తెలంగాణాకు చెందిన డీసీఏ క్రికెట్ అకాడమీ లో శిక్షణ పొందిన అనేక మంది క్రికెటర్లు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించారు. తనకు ఈ అవకాశం రావడానికి కారకులైన ప్రభ క్రికెట్ అకాడమీ కోచ్ లు ఎం. ఉదయ కుమార్, పి. పార్వతీశం లకు వరలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

నవంబర్ 15 నాటికి800 కోట్లకు చేరనున్న ప్రపంచ జనాభా

13 నుండి విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈనెల 13 తేదీ ఆదివారం విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన టర్నర్ చౌట్రీలో ప్రారంభిస్తున్నామని విశాలాంధ్ర బ్యూరో ఏ రామకృష్ణ తెలిపారు. శుక్రవారం టర్నర్ చౌట్రీ లో బుక్ హౌస్ మేనేజర్ పిఏ రాజు, అరసం రాష్ట్ర కార్యదర్శి ఉప్పల అప్పలరాజు ల కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10.30 గంటలకు విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రారంభిస్తారని, ముఖ్యఅతిథిగా జీవీఎంసీ కమిషనర్ పి. రాజా బాబు హాజరవుతారని తెలియజేశారు. 40 ప్రచురణ సంస్థల సహకారంతో 20వేల రకాల పుస్తకాలను ఈ పుస్తక ప్రదర్శనలో అందుబాటులో ఉంచుతున్నామని తెలియజేశారు. అన్ని రకాల పుస్తకాలు ఒకే చోట అందుబాటులో దొరికే ఏకైక ప్రదర్శన విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనే అన్నారు. పుస్తక ప్రజలకు పుస్తక పండగ వచ్చిందని పుస్తక ప్రియులంతా ఈ ప్రదర్శనను తిలకించి విజయవంతం చేయాలని కోరారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ సాహిత్యకారులు, రచయితలు, కవులు, కళాకారులు రచన చేసిన పుస్తకాలను ఈ పుస్తక ప్రదర్శనలో అందుబాటులో ఉంటాయన్నారు. అభ్యుదయ, ప్రగతిశీల, సాహిత్యాన్ని ప్రజలకు అందించి ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని కల్పించడమే లక్ష్యంగా విశాలాంధ్ర విజ్ఞాన సమితి 1952 లో విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ స్థాపించి తెలుగు రాష్ట్రాల్లో విశేష కృషి చేసిన విశాలాంధ్రకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2022 వైయస్సార్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డును అందుకునే అవకాశం దక్కించుకున్నారు. సాహిత్యాన్ని కేవలం బుక్ హౌస్ ల ద్వారా నగర ప్రాంతాలకే పరిమితం కాకుండా, మారుమూల గ్రామాలకు, గిరిజన ప్రాంతాలకు సాహిత్యం అందించడమే లక్ష్యంగా సంచార పుస్తక ప్రదర్శన పేరుతో విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన బస్సులను ప్రజలకు అందుబాటులో ఉంచుతుందన్నారు.

ఉక్కు ఆందోళనకారుల అరెస్ట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 640రోజుల నుండి నిరాహార దీక్షలు జరుగుతున్న కూర్మన్నపాలెం జంక్షన్‌లో వున్న నిరహార దీక్షల శిబిరంలోని 6గురు మహిళలుతో సహా 50మందిని కార్మికులను అరెస్టు చేసారు. అరెస్టు అయిన వారిలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్లు డి.అదినారాయణ, మంత్రి రాజశేఖర్, జె. అయోధ్యరామ్, తదితరులను అరెస్టు చేసారు. దీనిని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా శాంతియుతంగా 3రోజుల శాంతియుత నిరసనకు పరిరక్షణ కమిటీ పిలుపు నిచ్చింది. పోలీసుల అనుమతితోనే గత 640 రోజులుగా శాంతియుత దీక్షలు సాగుతున్నాయి. ఈ రోజు ఉదయం నుండి వందలాది మంది కార్మికులు, వారి కుటుంబ సభ్యులతో సహా దీక్షల్లో కూర్చున్నారు. వీరిని పోలీసులు చుట్టుముట్టి మధ్యాహ్నం అక్రమంగా అరెస్టులుచేసి వ్యాన్‌లలో బలవంతంగా ఎక్కించి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

ప్రజాస్వామ్యదేశంలో చట్ట బద్దంగా నిరసన తెలిపే హక్కులేదా? విశాఖ ఉక్కు పోరాటానికి మద్దతు ఇస్తున్నట్లుగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ అరెస్టులు ద్వారా తమ నిజ స్వరూపాన్ని బయట పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కుమ్మక్కై స్టీల్‌ప్లాంట్‌ని అమ్మాలని కుట్ర చేస్తున్నారని అర్థమౌతున్నది. పోస్కో, అదానీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమ్ముడుపోతే ప్రజలు సహించరని హెచ్చరిస్తున్నాం.

రేపు 3వ రోజున కూడా ఎంత నిర్బంధం ప్రయోగించినా మా నిరసన కొనసాగుతుందని తెలియజేస్తున్నాం.

జనహిత మ్యాట్రిమోనీ
తెలుగు బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్,
(మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం- 530003

తేది: 13-11-2022 (ఆదివారం)
సమయం: మధ్యాహ్నం 2.00 గం.ల నుండి
సాయంత్రం గం. 5.00 వరకు
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై
బెంగుళూరు, పూణె వంటి ప్రముఖ
నగరాలలో పని చేస్తున్న సుమారు
400 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు
9393949345, 8074541283
9030841841 (సాయి గణేష్: హైదరాబాద్)

(మొదటి పేజీ తరువాయిలు)

రాజీవ్ గాంధీ హంతకుల విడుదలకు ఆదేశాలు

తమిళనాడులో ఏ పార్టీ అధికారంలో ఉన్నా రాజీవ్ హంతకుల విడుదల వ్యవహారం భావోద్వేగపరమైన అంశంగా మారిపోయింది. రాజీవ్ హంతకు కుట్ర చేసి అమలు చేశారన్న ఆరోపణలు రుజువుకావడంతో మొత్తం ఏడుగురికి గతంలో ఉరిశిక్ష విధించారు. అయితే ఇందులో నళినిని క్షమిస్తున్నట్లు రాజీవ్ భార్య సోనియాగాంధీ, పిల్లలు రాహుల్, ప్రియాంక జైల్లో ఆమెను కలిసిన తర్వాత ప్రకటించారు. దీంతో సుప్రీంకోర్టు 2000 సంవత్సరంలో ఆమె ఉరిశిక్షను కాస్తా జీవితాల ఖైదుగా మార్చింది. 2014లో మిగిలిన దోషులకు కూడా ఉరిశిక్ష జీవితఖైదుగా మారింది. అప్పటి నుంచి విడుదల కోసం వీరు చేస్తున్న ప్రయత్నాలు ఇప్పటికి ఫలించాయి.

రుషికొండపై గెస్ట్ హౌస్ నిర్మాణం.. జోక్యం చేసుకోలేమన్న సుప్రీం

అనుమతులను ఉల్లంఘించి రుషికొండపై ఏపీ ప్రభుత్వం నిర్మాణాలు చేపడుతోందంటూ ఎంపీ రఘురామ పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు ఆదేశాలను కూడా పాటించడం లేదన్నారు. రుషికొండపై నిర్మాణాలకు వెంటనే స్టే విధించాలని కోరారు. న్యాయమూర్తులు సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ అభయ్ ఎస్. ఓకా నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారించింది.

నిరుపేదలకు దేవుడు ఆర్‌యంపి వైద్యుడు నారాయణరావు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): నిరుపేదలకు దేవుడు ఆర్ యం పి వైద్యుడు నారాయణరావు పూజిస్తారు. రోగుల దగ్గర డబ్బులు ఉన్నా, లేకున్నా వైద్యం చేసేవాడు నారాయణరావు, ఆయనకు సేవే తప్ప నగదు మీద ఆసలేదు. ఆ ఆశ ఉంటే ఇప్పటికే దర్జాగా బతికేవాడు. సొంత భూములను అమ్మేవాడు కాదు. ఈ మేరకు మన్యం జిల్లా కేంద్రానికి కోతవేటు దూరంలో ఉన్న బందలుప్పి అనే పచ్చని గ్రామంలో అనేక ప్రాంతాల నుండి వచ్చిన ఎందరో పేదలకు వైద్యం చేస్తూ పేదలు డాక్టర్ గా, ఏలిస్తే పలికే దైవంలా బందలుప్పి గ్రామానికి చెందిన నల్ల నారాయణరావు అనే వైద్యుడు పేరు ప్రఖ్యాతలు పొందారు. కరోనా మహమ్మారి కోరలు చాచి ప్రజల ప్రాణాలను మింగేస్తున్న సమయంలో కూడా, తన ప్రాణాలను పలంగా పెట్టి పూరి గుడిసెలోనే ఎందరో పేదల ప్రాణాలు కాపాడు కున్నారు ఆ వైద్యుడు. పేరుకు ఆర్.ఎంపీ. డాక్టర్ అయిన పెద్ద పెద్ద డాక్టర్లతో ఉన్న పరిచయాలను పేద రోగులు కోసం సంప్రదింపులు జరిపి వారు ఆదేశాలతో వైద్యం పై జాగ్రత్తలు తీసుకుంటారు. పార్వతీపురం ప్రాంతంలోనే కాకుండా అలమండ, విశాఖపట్నం, రాయగడ, సాలూరు, దుగ్గేరు, నీలవడి తదితర ప్రాంతాల నుండి ఎందరో రోగులు ఆ పల్లె వైద్యుడు దగ్గరికి వచ్చి వారి రోగాలను నయం చేసుకుంటూరు. దూర ప్రాంతాల నుండి వచ్చిన రోగులకు వైద్య సదుపాయంతో పాటు భోజన వసతులు కూడా కల్పిస్తాడు ఆ వైద్యుడు. ముఖ్యంగా పక్షవాతంతో బాధపడుతున్న రోగులుకు అతి తొందరలోనే సామాన్య స్థితికి తీసుకురాగలిగే సమర్థుడనే ప్రజలు చెబుతుంటారు. పెద్ద పెద్ద ధనవంతులు కూడా ఎక్కడెక్కడో వైద్యం చేసుకుని నయం కాక, చివరి క్షణాల్లో ఆ పల్లె వైద్యుడు దగ్గరికి వచ్చి తన రోగాన్ని నయం చేసుకునే రోజులు కూడా ఉన్నాయి. ఆర్.ఎం.పి డాక్టర్ అయిన నల్ల నారాయణరావు బందలుప్పి గ్రామానికి గతంలో సర్పంచ్ గా పలు సేవలు ప్రజలకు అందించారు. ఆ వైద్యుడుకు భూములు, ఆస్తులు ఉన్న పేద వాడిని ఆదరించి ఆదుకోవడంలోనే తన సంతోషాన్ని వెతుక్కుంటారని అక్కడ ప్రజలు మాట. లక్షలా రూపాయలు కొన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఖర్చులు చేసి ప్రాణాలు కోల్పోయిన పరిస్థితుల్లో కూడా మనం నిత్యం చూస్తూ ఉంటాం. కానీ ఆ పల్లె వైద్యుడు నిరుపేదల కోసం తన చివరి క్షణం వరకు వైద్యం చేస్తూ తన జీవితాన్ని అంకితం చేయడం గొప్ప విషయం అని ప్రజలు భావిస్తున్నారు.

సంగీత దర్శకుడు ఇళయరాజాకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిన మోదీ

ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజాకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

దిండిగల్‌లోని గాంధీగ్రామ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్ 36వ స్నాతకోత్సవంలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇళయరాజాకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. గాంధీగ్రామ్‌లో తనకు స్వాగతం పలికిన ప్రజలందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

స్నాతకోత్సవంలో మోదీ మాట్లాడుతూ, గాంధీగ్రామ్‌ను స్వయంగా మహాత్మా గాంధీయే ప్రారంభించారని తెలిపారు. గ్రామీణాభివృద్ధి గురించి గాంధీ ఆలోచనల స్ఫూర్తిని ఇక్కడ చూడవచ్చునని తెలిపారు. గాంధీ చెప్పిన విలువల ఔన్నత్యం పెరుగుతోందని చెప్పారు. ఘర్షణలకు ముగింపు పలకడం కోసమైనా, వాతావరణ సంక్షోభం విషయంలోనైనా గాంధీ చెప్పిన విలువలు ఇప్పటికీ ఆచరణ యోగ్యమైనవేనని తెలిపారు.

నేడు జరగనున్న మీటింగ్ కి రావాల్సిందే

గాజువాక, (విశాఖ సమాచారమ్): ప్రధాని మోదీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇలా పర్యటన సామాన్య ప్రధానికానికి సంకటంగా మారాయి. ప్రత్యేకించి జగనన్న నవరత్నాలు అందుకుంటున్న లబ్ధిదారుల్లు మరింత కంటకంగా మారాయి. శనివారం విశాఖలో జరగనున్న మోదీ సభకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరు కావాల్సిందే అంటూ జీవీఎంసీ సిబ్బంది ఇప్పటికే వాలంటీర్ల ద్వారా ప్రతి ఒక్కరికి ఫోన్ చేసి హెచ్చరిస్తున్నారు. ఇళ్ల పట్టా తీసుకున్న వాళ్లు గాని రుణాలు తీసుకున్న వాళ్లు ఆసరా పింఛన్లు తీసుకుంటున్న వాళ్లు అందరూ ఎవరెవరు రావాలో జాబితా మొత్తం చదివేస్తూ మరి తప్పనిసరిగా హాజరు కావాలని సూచిస్తున్నారు. గర్భిణీలు బాలింతలు రలేమని చెబుతున్నా కూడా వాలంటీర్లు ఊరుకోకపోవడం ఇక్కడ కోసమెరుపు. రాకపోతే ఇబ్బంది పడతారని పథకాలు నిలిచిపోతాయని ఫోన్ లోనే వార్నింగ్ ఇస్తున్నారు. దీంతో లబ్ధిదారులంతా అందోళన చెందుతున్నారు. ముఖ్యంగా మహిళలు వృద్ధులు బాలింతలు గర్భిణీలు, చిన్న పిల్లల తల్లులు ఈ సమావేశానికి వెళ్లాలా వద్దా అంటూ సంశయిస్తున్నారు. వెళ్లకపోతే పథకాలు నిలిచిపోతాయంటూ వాటిని అందించే వాలంటీర్లే నేరుగా చెబుతుండడంతో వారిలో అందోళన మొదలైంది. ఇంట వద్ద వారిని చూసుకోవడానికి గాని ఎవరూ లేరని కొందరి సమస్య అయితే చిన్న పిల్లలతో వెళ్లి ఎన్ని అవస్థలు పడాలో అని మరికొంతమంది భయపడుతున్నారు. ఏది ఏమైనా రావాల్సిందే. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఎక్కడ చూసినా ఇదే చర్చ. వెళ్లాలంట వెళ్లక పోతే పథకాలు రావట అని సామాన్య మధ్యతరగతి ప్రజానీకం తమ బంధువులు స్నేహితులు తో చర్చించుకోవడం కనిపించింది. సభా ప్రాంగణానికి ఎలా వెళ్లాలి ఎలా రావాలి అనేదానిపై అందరి దృష్టి ఇప్పుడు మళ్ళింది. వెళ్లి ఎన్ని గంటలు ఉండాలో మళ్ళీ ఎలా రావాలో అనే మీమాంసలో అంతా ఉన్నారు. ఇక ట్రాఫిక్ ఇబ్బందులు ఎలాగూ తప్పవు శనివారం ప్రధాని ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో విశాఖ వాసుల కష్టాలు వెళితో ఏమవుతుందో, వెళ్లకపోతే ఏమవుతుందో అనే సతమతమవుతూ ఉన్నారు. పర్యటనను విజయవంతం చేయాలని వైకాపా నాయకుల సరదాతో ఇటు లబ్ధిదారులకు అటు వాలంటీర్లకు నిద్ర కరువైంది.

మాతృ మరణాల పట్ల పక్కా విశ్లేషణ జరగాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): మాతృ మరణాలు జరిగితే పక్కా విశ్లేషణ ఉండాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం మాతృ మరణాల పట్ల జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతృ శిశు మరణాలు సంభవించకుండా ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మాతృ మరణాలు జరుగుటకు సౌకర్యాల లోపమా, వైద్య సేవలలో లోపమా, సామాజిక పరమైన అంశాలు ఉన్నాయా అనే కారణాలను విశ్లేషించాలని ఆయన స్పష్టం చేశారు. ఉప కమిటీ పక్కాగా విచారణ చేయాలని ఆయన ఆదేశించారు. గర్భిణీలు ప్రసవ సమయంలో మృతి చెందితే అందుకుగల నిర్దిష్టమైన కారణం కనుగొనాలని ఆయన స్పష్టం చేశారు. వైద్య సౌకర్యాలు అందుబాటు, క్లినికల్ సౌకర్యాల లభ్యత, సామాజిక విధానంలో జరిగిన తప్పులు విశ్లేషించాలని ఆయన సూచించారు. హైరిస్క్ కేసులకు స్థానిక ఆర్.ఎం.పి వైద్యులు చికిత్స అందించడం పట్ల తీవ్రంగా పరిగణించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కొన్ని మండలాల్లో హైరిస్క్ కేసులకు ఆర్.ఎం.పిలు ఐ.వి. ఫ్లూయిడ్స్ ఇవ్వడంతో గర్భిణీల ఆరోగ్య పరిస్థితుల్లో విపరీతమైన మార్పులు వచ్చి మరణాలు సంభవిస్తున్నట్లు ఏ.ఎన్.ఎం, ఆశా కార్యకర్తలు వివరించడం పట్ల జిల్లా కలెక్టర్ తీవ్రంగా పరిగణించారు. ప్రసవాలకు వచ్చే వారి రక్తపు గ్రూప్ ముందుగా పీ.హెచ్.సి స్థాయిలో గుర్తించి జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారికి తెలియజేయాలని ఆయన అన్నారు. అవసరం మేరకు రక్తపు యూనిట్లు సిద్ధం చేయాలని ముఖ్యంగా నెగిటివ్ బ్లడ్ గ్రూప్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఇప్పటి వరకూ చికిత్స అందించిన నెగిటివ్ బ్లడ్ గ్రూప్ వ్యక్తుల వివరాలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. అటువంటి కుటుంబ సభ్యులను రక్త దానానికి విజ్ఞప్తి చేయాలని ఆయన సూచించారు.

లిరక్త దానానికి ముందుకు రావాలి : ప్రసవ సమయంలో అవసరమగు రక్తపు యూనిట్లు, ముఖ్యంగా నెగిటివ్ బ్లడ్ గ్రూప్స్, అందుబాటులో ఉండక పోవడంపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్పందిస్తూ యువత రక్త దానానికి ముందుకు రావాలని కోరారు. రక్త దానం ప్రాణ దానమని గుర్తించాలని ఆయన పేర్కొన్నారు. రక్త దాతలు నిజమైన హీరోలు అని అన్నారు. రక్త దాతలు తమ పేర్లను జిల్లా ఆసుపత్రిలో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా ఆసుపత్రిలో ఇందుకు ప్రత్యేక కౌంటర్ ను శని వారం ఏర్పాటు చేయడం జరుగుతోందని ఆయన వివరించారు. ప్రత్యేక కౌంటర్ వద్ద పేరు, ఫోన్ నంబరు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా నెగిటివ్ బ్లడ్ గ్రూప్ ఉన్న వ్యక్తులు ముందుకు వచ్చి సహకరించాలని, ప్రాణాలు కాపాడాలని కోరారు.

క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలి

పీ.హెచ్.సి వైద్యులు, క్షేత్ర స్థాయి వైద్య సిబ్బంది గ్రామాల్లో గర్భిణీల ఆరోగ్యం పట్ల పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. హై రిస్క్ కేసులకు ఆర్.ఎం.పిలు చికిత్స చేయరాదని ఆయన స్పష్టం చేశారు. అటువంటి చికిత్స అందించేవారిపై కేసులు నమోదు చేయడం జరుగుతోందని ఆయన అన్నారు. ప్రసవ సమయంలో ఉన్న గర్భిణీల ఆరోగ్యం పట్ల అత్యంత జాగరూకత ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ప్రాణాలతో చెలగాటం వద్దని ఆయన సూచించారు.

లిప్రాంతాలను గుర్తించండి - అవగాహన కల్పించండి.

మూడు కంటే ఎక్కువ మంది పిల్లలు కలిగిన కుటుంబాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. గుమ్మలక్ష్మి పురం మండలంలో ఒక గ్రామంలో 30 సంవత్సరాల వయస్సులో 8వ కాన్పులో మృతి చెందినట్లు గుర్తించారు. దీనిపై స్పందిస్తూ ఇటువంటి అభ్యర్థులను మండలాల వారీగా గుర్తించాలని సూచించారు. ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, దానిని నివారించాలని ఆయన ఆదేశించారు. ఇటువంటి ప్రాంతాలను గుర్తించి, కుటుంబ నియంత్రణ చికిత్సలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు మాట్లాడుతూ జిల్లాలో 11 మాతృ మరణాలు సంభవించాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.బి.వాగ్దేవి, వైద్య శాఖ అధికారులు ధరవ భాస్కరరావు, అనిల్, టి. జగన్మోహన రావు, సి.హెచ్.విజయ కుమార్, జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి గొల్లి వరహాలు, తదితరులు పాల్గొన్నారు..

నాటు సారా ప్యాకింగ్ తయారీ కేంద్రం పై మెరుపు దాడులు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): 440లీటర్ల నాటు సారా, 600 నాటు సారా ప్యాకెట్లు, ప్యాకింగ్ మెషీన్ ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం ఒకరు అరెస్ట్, మరో ముగ్గురిపై కేసు నమోదు పార్వతీపురం మన్యం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వి. విద్యా సాగర్ , స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ దిలీప్ కిరణ్ వారి ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ యల్. ఉపేంద్ర అధ్యర్యంలో ఆంధ్ర ఒడిషా సరిహద్దు సమీపంలో గల పార్వతీపురం మండలం పనసభద్ర గ్రామ సమీపంలో నాటు సారా ప్యాకింగ్ తయారీ కేంద్రంపై దాడులు చేసి 440 లీటర్ల నాటు సారా, 600 నాటు సారా ప్యాకెట్లు, ప్యాకింగ్ మెషీన్ ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని అదే గ్రామానికి చెందిన కోలక. కృష్ణను అరెస్టు చేసి, ఈకేసు లో ప్రమేయమున్న మరో ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేయడం జరిగింది. ఈ దాడులో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఎల్.ఉపేంద్ర, యస్ఐ శేఖరం సిబ్బంది పాల్గొన్నారు.

రూ.450 కోట్లతో అత్యాధునికంగా అభివృద్ధి చేయనున్న విశాఖపట్నం రైల్వేస్టేషన్ నమూనా..
ఈ నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేయనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.

పంచాంగం

శనివారం 12-11-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

తిథి : బ. చవితి రా. 10.27
నక్షత్రం : మృగశిర ఉ. 07.23
వర్జ్యం : ఉ. 04.54 ల 06.41

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

నేడు ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రధాని బహిరంగ సభ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరంలో తలపెట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమములకు శంకుస్థాపన చేసే నిమిత్తం భారత ప్రధానమంత్రి నరేంద్రమోది శుక్రవారం సాయంత్రం 7.30కు విశాఖ నగరానికి విచ్చేశారు. తమిళనాడులోని దిడ్‌గుల్‌లో గాంధీ గ్రామ్ రూరల్ ఇనిస్టిట్యూట్ 36వ కాన్వొకేషన్‌లో పాల్గొన్న అనంతరం ప్రధానమంత్రి ప్రత్యేక విమానంలో బయల్దేరి విశాఖపట్నంలోని ఐఎన్ఎస్ డేగా నేవీ విమానాశ్రయానికి చేరుకున్నారు. అనంతరం నౌకాదళ అతిథి గృహం ఐఎన్ఎస్ చోళాలో ఆయన పలువురు ప్రముఖులతో సమావేశమయ్యారు.

జనసేన అధినేత, నటుడు పవన్‌కల్యాణ్‌తో సుమారు అరగంటసేపు ప్రధానమంత్రి వ్యక్తిగతంగా భేటీ అయ్యారు. అనంతరం ఐఎన్ఎస్ డేగా నుండి ప్రధాని రోడ్‌షోలో పాల్గొన్నారు. దారి పొడవునా ప్రజలకు అభివాదం చేశారు.

ప్రధానమంత్రిని ఐఎన్ఎస్ డేగా విమానాశ్రయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి, గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్ నరసింహారావు, ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్, ఎంపీ ఎం.వి.వి.సత్యనారాయణ, రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్ స్వాగతించారు.

శనివారం ఉదయం సరిగ్గా 10 గంటలకు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రధాని బహిరంగ సభ ప్రారంభమవుతుంది. 10.25 నిమిషాల నుండి 10.32 వరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డితో ప్రసంగిస్తారు. అనంతరం స్థానిక నాయకులు ప్రసంగిస్తారు. 10.50 ని.ల నుండి 11.30 వరకు ప్రధానమంత్రి నరేంద్రమోది ప్రసంగిస్తారు. వేదికపై కేవలం 9 మందికి మాత్రమే అవకాశం కల్పించారు. ప్రధానమంత్రితోబాటుగా ముఖ్యమంత్రి, రాష్ట్ర గవర్నర్, కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్. నరసింహారావు, సీఎం రమేష్, విశాఖపట్నం ఎంపీ ఎం.వి.వి.సత్యనారాయణ, ఎమ్మెల్సీ పి.వి.ఎన్. మాధవ్, నెల్లూరు ఎమ్మెల్సీ వాకాటి నారాయణ రెడ్డిలకు మాత్రమే వేదికపై అవకాశం కల్పించారు.

కమనీయం అప్పన్న కల్యాణం

సింహాచలం, (విశాఖ సమాచారమ్): శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలం (విశాఖపట్నం) శుక్రవారం శ్రీశ్రీశ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. అర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తులు, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రా గమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, సూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

సింహాద్రి అప్పన్నకు 108 బంగారు సంపెంగలతో స్వర్ణపుష్పార్చన

సింహాచలం, (విశాఖ సమాచారమ్): శ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలం 10-11-2022 శ్రీ స్వామివారికి 108 బంగారు సంపెంగలతో స్వర్ణపుష్పార్చన, ప్రతి గురువారం, ఆదివారం, ఉదయం స్వామివారికి స్వర్ణపుష్పార్చన భక్తులు ప్రతీ వారం పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ చేయించుకుంటున్నారు, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా పలు అర్జిత సేవలు వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజ స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధిష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యకంగా మరియు పరోక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి అర్జిత సేవలలో పాల్గొని తరించారు.

విశాఖ సమాచారమ్

శనివారం 12-11-2022

భార్యాభర్తల అనుబంధం

నీకెంత అదృష్టం కలసి వచ్చినా నువ్వెంత కష్టం చేసే వాడివే అయినా నీ భార్య సహకారం లేనిదే నువ్వే రంగంలోనూ రాణించలేవు.

తన భర్త ఆదాయం, ఖర్చులను గమనిస్తూ... తనకు సంబంధించిన ఖర్చులను తగ్గించుకునే భార్య నిజంగా ఓ వరమే.

అర్థం చేసుకునే భార్య దొరికితే అడుక్కుతినేవాడు కూడా హాయిగా జీవిస్తాడు.

అహంకారి భార్య దొరికితే అంబానీ అయినా సన్యాసంలో కలవాల్సిందే.

ప్రతి భర్త తన భార్యను... మరో తల్లి రూపంగా భావిస్తే.. ప్రతి భార్య తన భర్తను.. మొదటి బిడ్డగా పరిగణిస్తుంది...

మధురమైన బంధం... ఇప్పటికీ... ఎప్పటికీ... భార్యకు సేవ చేయడం అంటే బానిసగా బ్రతుకుతున్నామని కాదు అర్థం బంధాన్ని గౌరవిస్తున్నామని అర్థం.

సంసారం అంటే కలసి ఉండడమే కాదు. కష్టాలే వచ్చినా కన్నీరే ఏరులై పారినా ఒకరిని ఒకరు అర్థం చేసుకోని కడవరకూ తోడూ వీడకుండా ఉండడం. ఒక మంచి భర్త భార్య కన్నీరు తుడుస్తాడు ఏమో కానీ అర్థం చేసుకునే భర్త ఆ కన్నీటికి కారణాలు తెలుసుకుని... మళ్లీ తన భార్య కళ్లలో కన్నీరు రాకుండా చూసుకుంటాడు.

భార్యాభర్తల సంబంధం శాశ్వతం. కొంతమంది మధ్యలో వస్తారు. మధ్యలోనే పోతారు. భార్యకి భర్త శాశ్వతం. భర్తకు భార్య శాశ్వతం. ఇంటి వ్యవహారాలు చక్కగా నిర్వహించగలిగే ప్రతి గృహిణీ... గొప్ప విద్యావంతురాలి కిందే లెక్క...! అమ్మ లేకుంటే మనకు జన్మ లేదు. భార్య లేకుంటే ఆ జన్మకు అర్థం లేదు. మోజు తీరగానే మూలనేసేది కాదు మూడుముళ్ల బంధం ముసలితనంలో కూడా మనసెరిగి ఉండేది 'మాంగల్య బంధం'. బంధాలు శాశ్వతంగా తెగిపోకుండా ఉండాలి అంటే ఎదుటివారు తప్పు చేస్తే క్షమించాలి. మనం తప్పు చేస్తే క్షమించమని అడగాలి.

మూర్ఖురాలైన మహిళ తన భర్తను బానిసను చేసి ఆ బానిసకు యజమానిగా ఉంటుంది. కానీ, తెలివైన మహిళ తన భర్తను రాజును చేసి ఆ రాజుకు తను రాణిగా ఉంటుంది. కుటుంబంలో ఎన్ని కీచులాటలున్నా... సమాజంలో భర్త పరువు నిలబెట్టాల్సిన బాధ్యత భార్యది. భార్యను చులకనగా చూడకుండా గౌరవించవలసిన ధర్మం భర్తది. నీ సంతోషం నేను కాకపోయినా నా చిరునవ్వు మాత్రం నువ్వే. నీ ఆలోచన నేను కాకపోయినా నా ప్రతిష్టకం నువ్వే. ప్రేమ అనేది చాలా విలువైనది. దాన్ని 'వివాహం' అనే అద్దాల బీరువాలో పెట్టుకుంటేనే అది రాణిస్తుంది. సృష్టి తీర్చిదిద్దిన అతి గొప్ప కళాఖండం - కుటుంబం.

గొడవ పడకుండా ఉండే బంధం కన్నా... ఎంత గొడవ పడినా విడిపోకుండా ఉండే బంధం దొరకడం ఒక గొప్ప వరం. పెళ్లి అనేది అందమైన పూలవనం లాంటిది. ఆ వనంలో మనం నాటే చెట్లు అందమైన పువ్వులనిస్తాయి. వివాహ వార్షికోత్సవం అంటే ప్రేమ, విశ్వాసం, భాగస్వామ్యం, సహనం, ఓర్పు ల సంగమాన్ని పండుగ చేసుకోవడమే.

నేలకు జారిన తారకలై ముత్యాల తలంబ్రాలు ఇద్దరి తలపున ముద్దగ తడిసిన తుంటరి జలకాలు!!

సప్తపది ఏడు అడుగులు మొదటి అడుగు - అన్న వృద్ధికి రెండవ అడుగు - బలవృద్ధికి మూడవ అడుగు - ధన వృద్ధికి నాల్గవ అడుగు - సుఖవృద్ధికి ఐదవ అడుగు - ప్రజాపాలనకి ఆరవ అడుగు - దాంపత్య జీవితానికి ఏడవ అడుగు - సంతాన సమృద్ధికి కోరుకున్న ఇంతి... నేడు నీ సతి... నేడు పట్టుకున్న ఆమె చేయి... విడవకు ఎన్నటికీ. వివాహాన్ని సుఖమయం చేసుకోవడానికి మీరెంత పాందికగా ఉన్నారనేది కాదు. పాందిక లేని విషయాలను మీరెలా సర్దుకుంటున్నారనేది ముఖ్యం.

కలిమి లేములలో... కలసిన మనసులతో... కలిదిడిగా మసలుకో.. కలకాలం సుఖసంతోషాలు పంచుకో... బంధం అన్నది అందమైన పుస్తకం లాంటిది.

పొరపాటు అనేది అందులో ఒక పేజీ మాత్రమే. ఆ ఒక్క పొరపాటు జరిగితే సవరించాలి కానీ... మొత్తం పుస్తకాన్ని చించివేయకూడదు.

మగవాడు గాలి పటం (అందని ఎత్తులకు ఎదగడం తెలుసు, కానీ తనను తాను నియంత్రించుకోవడం తెలీదు) ఆడది దారం, అతడికి ఆధారం (ఆమెకు వెన్నంటి ప్రోత్సహించడం తెలుసు, కానీ ప్రతిభను పదిమందికి ప్రదర్శించడం తెలీదు) విడివిడిగా దేనికీ విలువ లేదు ఒకట్లైతే ఇద్దరికీ తిరుగులేదు. భర్తకి భార్య బలం కావాలి బలహీనత కాకూడదు భార్యకి భర్త భరోసా కావాలి భారం కాకూడదు భార్యా భర్తల బంధం అన్యోన్యం కావాలి అయోమయం కాకూడదు.

మనసులోని ప్రేమను, బాధని కళ్లలో చూసి చెప్పకుండానే గుర్తించగలిగిన వ్యక్తి భాగస్వామిగా దొరికితే అంతకుమించిన అదృష్టం మరొకటి ఉండదు.

అందాన్ని చూసి ఇల్లు చేసుకోవడం అంటే ఇంటికి వేసిన రంగులు చూసి ఇల్లు కొనుక్కోవడమే. పెళ్లి అంటే ఊడూ-జోడూ, తోడూ-నీడా, కష్టం- సుఖం గురించి కాదు. ఇద్దరూ ఐక్యమైపోయి తమని ఉద్ధరించుకొనే ఒక మంచి అవకాశం. ప్రతీ అమ్మాయికి చదువుకున్న భర్త రావడం సహజం. కానీ తన మనసు చదివిన భర్త రావడం అదృష్టం.

ఆంధ్రకు ద్రోహం చేసిన ప్రధానమంత్రికి రాష్ట్ర పర్యటనచేసే అర్హత లేదు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకుండా ప్రత్యేక రైల్వే జోన్ ప్రకటించకుండా 32 మంది ప్రాణత్యాగాలతో సాధించుకున్న స్టీల్ ప్లాంట్ ను అమ్మకానికి పెట్టిన నరేంద్ర మోడీ కు ఆంధ్రప్రదేశ్ లో పర్యటించే అర్హత లేదని వామపక్షాలు,అఖిలపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో వక్తలు విమర్శించారు.స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్లో అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ,సిపిఎం,సిపిఐఎం ఎల్, ఆమ్ ఆద్మీ పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నల్లబెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు .మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. స్టీల్ ప్లాంటును ప్రైవేటు పరం చేయడం తగదని, ప్రత్యేక హోదా రైల్వే జోన్ ప్రకటించాలని నినాదంతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు అన్యాయం చేసి ఏం మొహం పెట్టుకుని ప్రధానమంత్రి పర్యటిస్తారని ఆయన పాలనలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువజన,విద్యార్థులు,ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యారని విమర్శించారు.రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తేవడం ద్వారా రైతులను కార్పొరేట్ సంస్థలకు అమ్ముబోగా వారి ప్రతిఘటనతో వెనక్కు తగ్గారు అన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ గా కుదించి కార్మిక హక్కులు హరించారన్నారు. సిపిఎం నాయకులు కోటేశ్వరరావు మాట్లాడుతూ 32 మంది ఆత్మబలి దానాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని తెగ నమ్మాలని చూస్తున్న మోడీకి జగన్ మోహన్ రెడ్డి స్వాగత సన్నాహాలు చేయడం గర్హించ తగ్గ విషయం అన్నారు. సిపిఐ ఎంఎల్ నాయకులు అజయ్ కుమార్ మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచి కార్మికులకు సదుపాయాలు తొలగించడం ద్వారా వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు.

ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు హరినాథ్ బాబు మాట్లాడుతూ విశాఖకు రైల్వే జోన్ ఇస్తామని మొండి చెయ్యి చూపించడం దుర్మార్గమన్నారు.

ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని విభజన హామీలు అమలు చేయాలని ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సీపీఐ నాయకులు వై. ఎస్ భద్రం, దొరబాబు, సన్యాసి రావు, తాకాశి. వెంకటేశ్వరరావు,ఏఐటీయూసీ నాయకులుకోన. లక్ష్మణ, కోరిబిల్లి. జగదీష్, సూరిబాబు, రామచంద్ర రావు,రైతు సంఘం నాయకులు కోరిబిల్లి. శంకర్రావు , ఆమ్ ఆద్మీ నాయకులు కె. వి రమణ, కె. రామకృష్ణ, సిపిఎం నాయకులు కర్రి. అప్పారావు,శంకర్, తలెయ్య బాబు, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ విశాఖపట్నం పర్యటనకు వస్తున్న సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ 3 లక్షల కోట్లు అప్పులున్న స్టీల్ ప్లాంట్ ను 30 వేల కోట్లు రూపాయలకు అదానికో అంబానీ కో పోక్స్కొ, కంపెనికో అమ్మివేయాలని కేంద్రం కుట్ర చేస్తుందని 32 మంది త్యాగ ఫలితంగా పదహారువేల మంది భూములు కోల్పోయారని విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అను నినాదంతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణకు అంగీకరించబోమని ప్రభుత్వ రంగ సంస్థలో ఉన్న విశాఖ ఉక్కు, కర్మాగారానికి గనులు కేటాయించాలని కొరియా కంపెనీ పోక్స్కొ, కంపెనీకి కేంద్ర ప్రభుత్వం గనులు కేటాయించిందని ఆటువంటిది ప్రభుత్వం రంగ సంస్థకు గనులు కేటాయించకపోవడం దుర్మార్గమైన చర్యని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తపరుస్తున్నారని మూడుసార్లు కార్మికుల సమ్మెలు రెండుసార్లు బంద్ లు జరిగాయని ఈ ప్రాంత ప్రజల మనోభావాలను మోడీ పరిగణలోకి తీసుకోవాలని స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించి నూరు శాతం సామర్థ్యంతో నడిచేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి విభజన చట్టంలోని షెడ్యూల్ 13 లో 7 రకాల పరిశ్రమలు 11 జాతీయ విద్యా సంస్థలు స్థాపించాలని ప్రతిపాదించారని ఒక్క పరిశ్రమ కూడా ఉత్తరాంధ్రకు రాలేదని 2015- 16 విద్యాసంస్థల నిర్మాణాలు పూర్తి చేయడానికి 11,672 కోట్లు కేటాయించవలసి ఉండగా ఎప్పటి వరకు 700 కోట్లకు మించి కేంద్రం ఇవ్వలేదని ఈ ప్రాంత అభివృద్ధికి 24 వేల కోట్లు ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వాల్సిన కేంద్రం మూడు సంవత్సరాలు ఏతాపికి జిల్లాకు 50 కోట్లు చొప్పున ఇచ్చి తీరని ద్రోహం చేశారని వైసిపి ప్రభుత్వం కేంద్రతో కొమ్ముకై, నిధులు

అడగకుండా జగన్ రెడ్డి కేసులు మాఫీ కోసం ఉత్తరాంధ్రను తాకట్టు పెట్టారని నాగ జగదీష్ మండిపడ్డారు. ఉత్తరాంధ్రలోని సుజల ప్రవంతి వంశధార వంటి ప్రాజెక్టులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండని సొగసునీటి ప్రాజెక్టులకు ఒక రూపాయి కేటాయించకుండా ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి సమస్యలను పక్కదోవ పట్టించడానికి చూస్తున్నారని వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ప్రజలు గమనిస్తున్నారని జగన్ రెడ్డికి దమ్ము ధైర్యం ఉంటే మోడీ పాల్గొన్న సమావేశం నుండి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఉపసంహరించు కుంటున్నామని వాల్తేరు డివిజన్ తో కలిపి రైల్వే జోన్ ప్రకటన చేయించాలని నాగ జగదీష్ వైసీపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో బీసీ సెల్ అధికార ప్రతినిధి విల్లూరి రమణబాబు టి ఎన్ టి యు సి పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి డివిఎ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కోటి తులసి పత్రీ కోటి కుంకుమార్చనలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో గవరపాలెం లో ఉన్న శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో అత్యంత ప్రతిష్టకరంగా 40 లక్షల రూపాయలతో నిర్వహిస్తున్న కోటి తులసి పత్రి పూజ ప్రారంభమయ్యాయి. ఆర్చక ఎగ్జామినర్ బంకుపల్లి సత్యనారాయణ, ప్రముఖ వేద పండితులు వెంపరాల చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం వినాయక పూజ, గోశాలలో గోపూజ, యాగశాలలో 108 మంది దంపతులిచే సామూహిక కోటి తులసి పత్రి, కోటి కుంకుమ అర్చనలు వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12:30 వరకు కోటి తులసి పత్రి పూజలు, మధ్యాహ్నం 3:15 నుండి సాయంత్రం ఆరు 15 నిమిషాల వరకు కోటి కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. పండితుల వేద మంత్రోచ్చరణలతో ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు ..కార్యదర్శి ..బుద్ద రమణాజీ . మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం అలాగే రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని లక్ష్మినారాయణ స్వామిని కోరుకుంటూ ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు. కరోనా వంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో కోశాధికారి కర్రి శివ సూర్యనారాయణ,ఆళ్లరామలక్ష్మినర్సింగరావు,పెంటకోట బాలకృష్ణ,పెంటకోట ఉమామహేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు, శ్రీ గౌరీ గీతా మహిళా మండలి సభ్యులు, సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళాసభ్యులు. అయ్యప్ప భక్త బృందం సభ్యులు.ఈ కార్య క్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు అంపాలు గోపాలకృష్ణ శర్మ, పాండురు సూర్యనారాయణ మూర్తి, శేషు, తేజ , పూజా కార్యక్రమంలో తమ సహకారాన్ని అందజేశారు. తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా కార్పొరేటర్ చినతల్లి జన్మదిన వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు, 84వ వార్డు కార్పొరేటర్ మాధంశెట్టి చినతల్లి- నీలబాబు జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య అట్టహాసంగా జరిగాయి. తాడి గ్రామంలోని వారి స్వగృహంలో జరిగిన వేడుకల్లో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి , మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని కేక్ కట్ చేసి చిన్న తల్లికి శుభాకంక్షలు తెలిపారు. చిన్న తల్లి భర్త నీల బాబు సర్పంచుగా, ఎంపీపీగా, జెడ్పీటీసీ గా, పని చేశారన్నారు.ఇప్పుడు కార్పొరేటర్ గా చిన్న తల్లి ఈ ప్రాంతానికి, ప్రాంత ప్రజలకు విశేష సేవలు అందిస్తున్నారన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్ని బాలాజీ, బొలిశెట్టి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కడిమిశెట్టి నరసింగరావు,అర్బన్ జిల్లా కార్యదర్శి పాలారపు త్రినాథ్, 84వ వార్డు పార్టీ అధ్యక్షుడు సిరపపల్లి సన్యాసిరావు, రాష్ట్ర ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్, రాష్ట్ర సంస్కృతి విభాగం నాయకులూ పెనుమత్స సాయి రాజు,కొట్టి రాంబాబు, తలారి లక్ష్మి ప్రసాద్, సాలపు మోహన్, కొట్ట రాంబాబు, బత్తుల శ్రీనివాసరావు, రాజు, శిరసపల్లి సత్తిబాబు,దానబోయిన నీలకంఠరావు,కరణం నివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు సత్యసాయి విద్యా విహార్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు కిరాణా సామాన్లు పంపిణీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 23 వ తేదీన జరుగబోవు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 97 వ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా జరుగుతున్న అనేక సేవా కార్యక్రమాల్లో భాగం గా మాధవధార లోని వానప్రస్థ ఓల్డ్ ఏజ్ హెూమ్ లో ఉన్న అశ్రయులకు, మాధవధార లోని కేర్ & లవ్ అనాథాశ్రమం లోని వారికి, మధురవాడ లోని వైజాగ్ ఓల్డ్ ఏజ్ హెూమ్ లోని వారికి బియ్యం వంటనూనె, పప్పులు , కిరాణా సామానులు , ఏనాయిలు, బ్రెడ్, బెడ్ షీట్స్ , సానిటరీ వస్తువులు, బాత్ రూమ్ సామగ్రి, పళ్ళు, బిస్కెట్స్, స్వీట్లు, బట్టలు, నైటీస్, శ్రీ సత్య సాయి విద్యా విహార్ స్కూలు విద్యార్థినీ విద్యార్థులు , సిబ్బంది ప్రేమతో అందచేశారు. శ్రీ సత్య సాయి విద్య విహార్ స్కూలు విద్యార్థులు పై ఆశ్రమాలు , అనాథాశ్రమాల్లో నివసిస్తున్న వారితో సంభాషించి వారిని ఆనందపరిచారు. పిల్లలు కూడా ఆనందంగా గడిపారు. అంతే కాకుండా స్కూలు విద్యార్థులు వృద్ధాశ్రమం లో ని వారికి కాయగూరలు కోయడం లో కూడా సహాయపడి వారి దీవెనలు కూడా అందుకున్నారు. ఈ సేవా కార్యక్రమాలు విశాఖ నగరం లోని వివిధ ప్రదేశాల్లో ఉన్న దినులకు శ్రీ సత్య సాయి విద్య విహార్ స్కూలు విద్యార్థినీ విద్యార్థులు , సిబ్బంది భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి పుట్టినరోజు అయిన 23 నవంబర్ దాకా చేయూతనందిస్తారు . విద్యార్థుల తో పాటు శ్రీ సత్య సాయి విద్య విహార్ స్కూలు టీచర్లు, అధ్యాపకేతర సిబ్బంది కూడా ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ సేవా కార్యక్రమాలన్ని శ్రీ సత్య సాయి విద్య విహార్ స్కూలు ప్రిన్సిపాల్ శ్రీమతి అయ్యగారి కౌసల్య పర్యవేక్షణలో జరుగుతున్నాయి.

నేర నియంత్రణ అవగాహన సదస్సు



అరకులోయ, (విశాఖ సమాచారమ్): ఈరోజు అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జిడి బాబు అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేలి మండలం లో గల ప్రభుత్వ జూనియర్ కాలేజిలో ఎవర్సెస్ ప్రోగ్రాం లో నేర నియంత్రణ అవగాహన సదస్సు మరియు మూడ నమ్మకాలు గురించి మీకోసం మీ పోలీస్ అనే ప్రోగ్రాం ద్వారా ప్రోగ్రాం కండక్ట్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సీఐ జిడిబాబు మాట్లాడుతూ ఎంతో టెక్నాలజీ వచ్చిన ప్రజలు ఎక్కువ శాతం ఆక్షరాస్యతలైన కాలాలు మారుతున్న ఇంకా ప్రజలు మూఢనమ్మకాలను నమ్మడం పై ఆసంతృప్తి తెలియజేశారు చాలామంది ఈ మూడ నమ్మకాలతో అనారోగ్యానికి పాలవుతున్నారు ఆరోగ్యం బాగోలేదని ఎవరో ఏదో చేశారని మూఢనమ్మకాలతో అనారోగ్యానికి గురవుతున్నారు ఆలాంటివారికి ఇలాంటి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంతో ఎంతో అవగాహన కలుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అరకువేలిఅరకువేలి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ కుమార్ బాబు , హెడ్ కానిస్టేబుల్ పురంధర్, కానిస్టేబుల్స్ విశ్వనాథం, రామ రాజ్, రాంసింగ్, మరియ కాలేజ్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

అత్యంత దుర్మార్గంగా వ్యవహరించిన రాష్ట్ర ప్రభుత్వం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్టీల్ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కూర్చున్నపాలెం స్టీల్ ప్లాంట్ అర్చ్ వద్ద గత 635 రోజులుగా శాంతియుతంగా కార్మికులు దీక్షలు నిర్వహిస్తున్నారు. రేపు దేశ ప్రధాని విశాఖ పర్యటన నేపథ్యంలో ఈ రోజు స్టీల్ కార్మికులు కుటుంబాలతో సహా శాంతియుతంగా దీక్షలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం అత్యంత దుర్మార్గం పోలిస లను ప్రయోగించి దీక్షల్లో కుర్చున్న పోరాట కమిటీ నాయకులను, మహిళల ను ఈడ్చుకుంటూ వ్యానులో వేసి అరెస్టు చేశారు. సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడును కూర్చున్నపాలెం వద్ద ఉన్న దీక్షా శిభిరం వద్దకు బ్కెకొప్పి వెళ్తుంటే గాజువాక శ్రీనగర్ వద్ద అడ్డగించి అరెస్టుచేశారు. ఈ అక్రమ అరెస్టులను సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. విభజనతో తల్లడిల్లుతున్న ఆంధ్ర రాష్ట్రానికి విభజన చట్టం ప్రకారం ప్రత్యేకహెూదా, విశాఖ రైల్వేజోన్, వెనుకబడిన జిల్లాల ప్రత్యేక ప్యాకేజీ, పాలపరంకు నిధులు వంటి అనేక సమ స్యలను పరిష్కరించాల్సిన కేంద్ర బిజెపి ప్రభుత్వం వాటిని ఇవ్వకుండా మోసం చేసింది. రాష్ట్రానికి తలమానికంగా ఉన్న విశాఖ స్టీల్ప్లాంట్ను ఎలాగైనా ప్రైవేట్ కరణ చేయాలని చూస్తున్న నరేంద్ర మోడీ విశాఖ పర్యటనకు వస్తుంటే కేంద్రా న్ని నిలదీయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావల్సిన హక్కుల కోసం, స్టీల్ప్లాంట్ కోసం పోరాడుతున్న వారిపట్ల పోలిస బలగాలను ప్రయోగించి అరెస్టులు చేయించడం చిగ్గుచేటు. 5 కోట్ల మంది ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని అగౌరవపర్చే విధంగా వ్యవహరించడం సరైనదికాదు. స్టీల్ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఆసెంబ్లీలో తీర్మానం చేసిన రాష్ట్ర ప్రభుత్వం ప్లాంట్ పరిరక్షణ కోసం పోరాడుతున్న వారిని అరెస్టులు చేయడం అన్యాయం. రాష్ట్ర ప్రజల పట్ల చిత్తశుద్ధి వుంటే రేపు సభ వేదికపై నరేంద్ర మోడీ చేత స్టీల్ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడం లేదని ప్రకటించాలి. లేదంటే ప్రజా క్షేత్రంలో దోషులుగా నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని సిపిఎం హెచ్చరిస్తోంది.

పరవాడలో ప్రతిపక్షం నిద్రపోతుందా?

పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ మండల ప్రజల ఇబ్బందులను అధికార పార్టీ పట్టించుకోకపోయినా కనీసం ప్రతిపక్ష పార్టీ టిడిపి కూడా పట్టించుకోవడం లేదు నిద్రపోతుందా అని ప్రజల ప్రశ్నిస్తున్నారు. కళ్ళముందు ప్రజల యొక్క ఇబ్బందుల చూస్తున్న ముక్కు మూసుకొని సర్దుకుపోతున్నారే తప్ప ఇది ఏమిటి అని ప్రశ్నించే నాధుడే కరువయ్యారు. గ్రామంలో ప్రతి ఇంటిలో తెల్లవారుజామున బొగ్గు బూడిదను శుభ్రపరిచేశ%%దుకు ఆ ఇంటి ఇల్లాలు నానా అవస్థలు పడుతున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇదే బొగ్గు లారీల వ్యవహారములో అప్పటి ప్రతిపక్ష పార్టీ అయినా వైకాపా నాయకులు బొగ్గు బూడిద పై పలుమార్లు ధర్నాలు రాస్తారోకోలు చేపట్టారు. కనీసం అలా కూడా ఇప్పటి ప్రతిపక్షం ముందుకు రావడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ప్రజల యొక్క గోడు నాయకులు పట్టించుకోకపోతే మరి ఎవరితో మొరపెట్టుకోవాలి మహాప్రభు అంటూ ఆ భగవంతుడికి దండం పెట్టుకుంటున్నారు. ఎమ్మెల్యే ఉన్న లేనట్టే మండలంలోకి ఎందుకు వస్తున్నారు ఎందుకు వెళ్తున్నారో తెలియటం లేదని గుంతలపడ్డ రోడ్లు, రోడ్డుపైన బొగ్గు బూడిద కనిపించడం లేదా వీటి వలన ప్రజలు అనారోగ్య పాలవుతున్న ప్రజా ప్రతినిధులు తమ సొంత పనులు సక్కపెట్టుకునేందుకు సమయం సరిపోవటం లేదు ఇక ప్రజల సమస్యలు ఏమి తీరుస్తారు అని విమర్శలను కురిపిస్తున్నారు.

అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషి చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): దేశ ప్రథమ విద్యామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. ఆజాద్ పుట్టినరోజు, జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మౌలానా ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. కలెక్టర్ మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ గొప్ప విద్యావేత్త, తత్వవేత్త, కవి, రచయిత, భారతీయ విద్యా వ్యవస్థ నిర్మాత, స్వాతంత్ర భారత ప్రథమ విద్యామంత్రి అని చెప్పారు. దేశంలో ఆయన అందరికీ ఉచితంగా విద్య మొదలుకొని అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఆయనను భారతీయ విద్యా వ్యవస్థ సంస్కృతిపై నిపుణునిగా కీర్తి గడించారన్నారు హిందీ ఇంగ్లిష్ బెంగాలీ ఉర్దూ పెర్షియన్ అరబిక్ భాషల్లో పండితులని తెలిపారు. విద్యా సాహిత్యం సాంకేతికత అభివృద్ధికి అనేక సంస్థలను స్థాపించారని 1992లో భారతరత్న అందుకున్నారని తెలిపారు. మైనారిటీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు చెప్పారు. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన లతో పాటు పాస్టర్లకు ఇమాము, మౌజానులకు గౌరవ వేతనం చెల్లిస్తున్నారని, జగనన్న విద్యా దీవన పథకంలో విదేశాలలో చదువుకునే విద్యార్థులకు స్కాలర్షిప్ లు మంజూరు చేస్తున్నారన్నారు హజ్ లేదా జెరూసలెం తీర్థయాత్రకు వెళ్లే మైనార్టీలకు రూ.30 వేల వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాసరావు, సిబ్బంది, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు జానకి దేవి, సాంబమూర్తి, ఫ్యూచర్ వరల్డ్ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పిల్లవాడు చదువుకోవడమే అబుల్ కలాం కు నిజమైన నివాళి

విజయనగరం: జాతి యావత్తూ నిత్యం స్మరించుకోవలసిన వ్యక్తి అబుల్ కలాం ఆజాద్ అని జిల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారి పేర్కొన్నారు. దేశ తొలి విద్యా శాఖ మంత్రి గా పని చేస్తూ అనేక విద్యా సంస్థలను ఏర్పాటు చేశారని, అందుకే వారి జయంతిని జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు.

అబుల్ కలాం ఆజాద్, ప్రముఖ సంగీత విద్వాంసుడు కనకదాస జయంతి వేడుకలను కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పిల్లవాడు బడికి వెళ్లి చదువుకోవడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి యని అన్నారు. జిల్లాను శత శాతం అక్షరాస్యత దిశగా మార్చడానికి కృషి చేస్తున్నామని, అందులో భాగంగానే వయోజనులకు చిట్టి గురువులు అనే కార్యక్రమం ద్వారా అక్షరాస్యు లను చేస్తున్నామనిఈ నెల 13 న వారికి పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తద్వారా సత్తా శాతం అక్షరాస్యత సాధించ గలమనే ఆశిస్తున్నట్లు తెలిపారు.

కనకదాస గురించి మాట్లాడుతూ టిటిడి లో అంనమ్మయ్య కీర్తనలకు ఎంతటి విశిష్టత ఉందొ కనకదాస కీర్తనలకు అంతే విశిష్టత ఉందని పేర్కొన్నారు. చదువు, సంగీతం రెండింటి లో ప్రముఖులైన వారిని ఒకే రోజున స్మరించుకోవడం విశేషమని తెలిపారు.

లీడ్ ఇండియా ప్రతినిధి ఆచార్య వాసుదేవ్ మాట్లాడుతూ మనిషి స్థాయిని పెంచేది విద్య మాత్రమేనని భావించిన అబుల్ కలాం శాస్త్రీయ జిజ్ఞాసను పెంపొందించడానికి పరిశోధనా కళాశాలలను ఏర్పాటు చేశారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. గణపతి రావు, డి.ఈ.ఓ వెంకటేశ్వర రావు, సి.పి.ఓ బాలాజి, వయోజన వైద్యాధికారి సుగుణకర రసా, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రామనందం, బిసి సంక్షేమ అధికారి యశోధన రావు, ఈ.డి సెంటోజి రావు, మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ నాజర్, ముస్లిం ప్రతినిధులు రహీం, బాషా, కరీం తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చాలి

విజయనగరం: అత్యున్నత వ్యవసాయ విధానాల ద్వారా రైతుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చడంపై జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి దృష్టి కేంద్రీకరించారు. దీనిలో భాగంగా అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలతో ఇంతకుముందే చర్చించి, జిల్లాలో వ్యవసాయాభివృద్ధికి తగిన సూచనలు చేయాలని కోరారు. ఈ శాస్త్రవేత్తలతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు చేసిన ఎంతో విలువైన సూచనలను జిల్లాలో అమలు చేయడానికి కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు.

జిల్లాలో పర్యటించిన శాస్త్రవేత్తల బృందం

జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి మేరకు, గత మే నెల 10 వ తేదీ నుండి 12 వ తేదీ వరకు ఇక్రిశాట్ బృందం దత్తిరాజేరు, గరివిడి, పూసపాటి రేగ, బాడంగి మండలాల్లో పర్యటించింది. జిల్లాలో రైతులు అచరిస్తున్న పంటల సరళి, నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, రైతుల యొక్క సామాజిక సర్వే, మట్టినమూనాల సేకరణ వంటి కార్యక్రమాలు చెయ్యడం జరిగింది. ముఖ్యంగా జిల్లాలో తరచుగా వచ్చే తూఫాన్ల వల్ల జరుగుతున్న పంట నష్టం మరియు పంటల మార్పిడి కొరకు సాధ్యాసాధ్యాలు, పంట కాలంలో కూలీల కొరత, చెరువుల యాజమాన్యం మొదలైన విషయాల గురించి రైతులతో ఈ బృందం పూర్తి స్తాయిలో చర్చించింది.

పంటల దిగుబడి తగ్గడానికి కారణాలు

శాస్త్రవేత్తలు తాము గుర్తించిన అంశాలను, శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో వర్షపాతం సమృద్ధిగా వున్నప్పటికీ, మే, జూన్ నెలలో వర్షాలు తక్కువగా కురవడం మూలంగా, చెరువులు నిండే వరకు రైతులు ఎదురు చూస్తున్నందున ముదురు నారు నాట వలసిన పరిస్థితి ఏర్పడుతున్నదని తెలిపారు. దీని వల్ల దిగుబడి తగ్గుతుందని చెప్పారు. మొక్క జొన్న పంట విషయంలో సరైన సమయంలో తడులు ఇచ్చిన చోట్ల బాగా పంట దిగుబడి సమోదు అయ్యిందని తెలిపారు. జిల్లాలో భూములన్నీ తేలిక రకం కావడం వల్ల, భూమికి నీటిని పట్టుకొనే శక్తి తక్కువగా వున్నదని అన్నారు. బోరు బావులు కూడా తక్కువ సంఖ్యలో వున్నాయని, వాటి లో నీటి సామర్థ్యం కూడా తక్కువ వున్నదని చెప్పారు. అదే విధముగా జిల్లాలో వ్యవసాయ సీజన్లో కూలీల కొరత కూడా రైతులను వేదిస్తోందని అన్నారు. చెరువుల నిర్వహణ కూడా సక్రమంగా లేదని చెప్పారు. ఈ కారణాలవల్ల కొన్ని మండలాల్లో పంటల సంవృద్ధి తక్కువగా ఉందని చెప్పారు. జిల్లాలో జింక్ మరియు బోరాన్ లోపం కూడా చాలాచోట్ల కనబడుతున్నదని తెలిపారు.

దిగుబడి పెంచడానికి శాస్త్రవేత్తలు చేసిన సూచనలు

1. నీటి బడ్జెట్ ఆధారిత పంటల సరళి అమలు జరగాలి. నేల వాలు ననుసరించి వర్షపునీటిని ఒడిసిపట్టే పద్ధతుల గురించి ఆలోచించాలి. 2. భూమిలో సేంద్రియ పదార్థాన్ని పెంపొందించడానికి, పచ్చి రొట్ట పైరులు, పశువుల గత్తం ఎక్కువగా వాడాలి. దీని వల్ల నేలకు నీటిని పట్టివుంచే శక్తి పెరుగుతుంది. 3. పంటల మార్పిడి, ముఖ్యంగా ఫల మరియు వ్యవసాయ అడవి నమూనాలను అమలుపరచాలి. 4. కూలీల కొరతను అధిగమించడానికి వ్యవసాయ యాంత్రీకరణ చేపట్టాలి. 5. తక్కువ కాల వ్యవధి గల పంట రకాలను ప్రోత్సహించాలి. 6. రైతులకు నూతన వ్యవసాయ విధానాలు మరియు నీటి యాజమాన్యం పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలి. 7. చేను గట్ల పై కంది పంటను ప్రోత్సహించాలి. 8. మొక్క జొన్నను ఎక్కువ ప్రోత్సహించడం వంటి చర్యలు చేపట్టాలి. దీనివల్ల రైతుల ఆర్థిక పరిస్తితి మెరుగవుతుందని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ అధికారి ఏ టి రామారావు, ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు డాక్టర్ నూనె రాజేష్, డాక్టర్ ఎ వెంకట రాధ, డాక్టర్ పసుమర్తి రాజేష్, డైరెక్టర్ ఇక్రిశాట్ డాక్టర్ శ్రీనాద్ దీక్షిత్, డాక్టర్ రమేష్ సింగ్, డాక్టర్ కౌశల్ గార్గ్, డాక్టర్ యస్ గజానంద్ పాల్గొన్నారు.

జనసైనికుల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): నియోజకవర్గ జనసైనికుల ఆధ్వర్యంలో, జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీమతి తోలేటి శిరీష సమక్షంలో, పట్టణ జనసేన నాయకులు చెల్లుబోయిన సతీష గారి నాయకత్వంలో పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో జనసేన ఎంపీటీసీ అభ్యర్థి అయిన దళిత యువకుడు బలికిరి ప్రణయ్ కుమార్ మరణానికి వైసీపీ కారణమంటూ వైయస్సార్సీపి అశృత్యాన్ని గూండాయిజాన్ని ఖండిస్తూ, ప్రణయ్ ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పిస్తూ కొవ్వొత్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు. జనసేన పార్టీ ఆవిర్భావ సభకు స్థలాలను ఇచ్చారన్న ఆక్రోసంతో ఇప్పటం గ్రామస్తుల ఇళ్లను అన్యాయంగా కూల్చివేసి అమాయకులను రోడ్డుపాలు చేసిన వైసిపి పాలనా దాస్టికాన్ని ఎండగడుతూ నినాదాలు పలుకుతూ ఫ్లెక్స్ బ్యానర్లను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నుంచి పోటీ చేసిన ఎంపీటీసీ అభ్యర్థులు, కౌన్సిలర్ అభ్యర్థులు, వార్డు మెంబర్లు, పలువురు దళిత నాయకులు, మరియు నియోజకవర్గ జనసైనికులు పాల్గొనడం జరిగినది.

ఇండియన్ యూజర్లకు బ్లూ టిక్ వెరిఫికేషన్ మరింత భారం!

న్యూఢిల్లీ : ఎలన్ మస్క్ యాజమాన్యంలోని సోషల్ నెట్‌వర్కింగ్ వెబ్‌సైట్ ట్విటర్‌లో జరుగుతున్న మార్పుల ప్రభావం ఒక్కొక్కరిపై ఒక్కొక్క విధంగా ఉంటోంది. ట్విటర్ అకౌంట్ల బ్లూ టిక్ వెరిఫికేషన్ కోసం నెలకు 8 డాలర్లు చెల్లించాలని ట్విటర్ నుంచి నోటిఫికేషన్లు వస్తున్నాయి. అయితే ఈ రుసుము ఇండియన్ యూజర్లకు 8.91 డాలర్లు అవుతోంది.

ట్విటర్ బ్లూ సబ్‌స్క్రిప్షన్‌కు సంబంధించిన నోటిఫికేషన్లు ఇండియన్ యూజర్స్‌కు కనిపిస్తున్నాయి. బ్లూ టిక్ వెరిఫికేషన్ కోసం నెలకు రూ.719 (అంటే 8.91 డాలర్లు) చెల్లించాలని ఈ నోటిఫికేషన్ పేర్కొంది. ఈ సొమ్మును చెల్లించనివారి ట్విటర్ ఖాతాలోని వెరిఫికేషన్ టిక్‌ను ట్విటర్ తొలగిస్తుంది. ఈ సబ్‌స్క్రిప్షన్‌ను వసూలు చేయడం నవంబరు 10 నుంచి ప్రారంభమైంది. ఈ సబ్‌స్క్రిప్షన్‌ను ఎప్పుడు కావాలంటే అప్పుడు రద్దు చేసుకోవచ్చునని ట్విటర్ తెలిపింది. గడువు ముగియడానికి ఒక రోజు ముందు రద్దు చేసుకోవచ్చునని, అలా కాని పక్షంలో రద్దు చేసే వరకు రెన్యువల్ ఆటోమేటిక్‌గా జరిగిపోతుందని తెలిపింది. ట్విటర్ బ్లూ కావాలంటే నెలకు 8 డాలర్లు చెల్లించాల్సిందేనని ఎలన్ మస్క్ కరాఖండీగా చెప్పారు. అయితే భారతీయ యూజర్లు రూ.719 చెల్లించాలని ట్విటర్ నోటిఫికేషన్ చెప్పింది. శుక్రవారం నాడు రూ.719 అంటే 8.91 డాలర్లు. దీనినిబట్టి ఇండియన్ యూజర్లు 0.91 డాలర్లు లేదా 73 రూపాయలు ఎక్కువగా చెల్లించవలసి వస్తోంది. అయా దేశాల్లోని ప్రజల కొనుగోలు శక్తికి అనుగుణంగా ఈ రుసుమును వసూలు చేస్తామని ఎలన్ మస్క్ గతంలో చెప్పారు. దానినిబట్టి లెక్క వేస్తే, మన దేశంలో నెలకు సుమారు రూ.185 మాత్రమే వసూలు చేయవలసి ఉంటుంది. కానీ ఆయన మాటలకు, చేతలకు పొంతన లేకుండా రూ.719 చెల్లించాలని నోటిఫికేషన్లు వస్తున్నాయి. యూజర్ల నుంచి విజ్ఞప్తులు, ఫిర్యాదులు వస్తే, ఈ రుసుము తగ్గవచ్చునేమోనని కొందరు ఆశిస్తున్నారు. అయితే ట్విటర్ నుంచి దీనిపై అధికారిక స్పందన ఏదీ రాలేదు.



కాసులిస్తే సరి!

ఎస్.కోట మండలంలోని ఓ గ్రామంలో నివాస స్థలానికి సంబంధించి గ్రామకంఠం భూమి రిజిస్ట్రేషన్ ఈ ఏడాది జూన్‌లో జరిగింది. అయితే అంతకంటే ముందే భూ వాస్తవ పరిస్థితిని వివరిస్తూ స్థానిక రెవెన్యూ అధికారి ధ్రువపత్రం ఇవ్వాలి.

ఎస్.కోట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం. కాసులిస్తే సరి! కళ్లు మూసుకుని పని కానిచ్చేస్తారు

ఎస్.కోట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఆరోపణలు

రెవెన్యూ అధికారి సంతకం ఫోర్జరీతో రిజిస్ట్రేషన్

మూడు నెలల కిందట బాధితుడి ఫిర్యాదు

విచారణకు కలెక్టర్ ఆదేశం

ఇంతవరకూ అతీగతీలేని వైనం

(శృంగవరపుకోట)

ఎస్.కోట మండలంలోని ఓ గ్రామంలో నివాస స్థలానికి సంబంధించి గ్రామకంఠం భూమి రిజిస్ట్రేషన్ ఈ ఏడాది జూన్‌లో జరిగింది. అయితే అంతకంటే ముందే భూ వాస్తవ పరిస్థితిని వివరిస్తూ స్థానిక రెవెన్యూ అధికారి ధ్రువపత్రం ఇవ్వాలి. అప్పుడే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేయాలి. కానీ సదరు ధ్రువపత్రంపై ఉన్న పేరు, సంతకం తనది కాదని.. ఫోర్జరీ చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేశారని రెవెన్యూ అధికారి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సమగ్ర విచారణకు ఆదేశించారు. ఇది జరిగి మూడు నెలలు కావస్తున్నా.. విచారణ అతీగతీ లేదు. భూవాస్తవ పరిస్థితి మాట అటుంచితే.. సదరు అధికారి సంతకం ఫోర్జరీ చేసినా పట్టుకోలేకపోయారంలే రిజిస్ట్రేషన్ కార్యాలయం పాత్రపై ఇప్పుడు అనుమానాలు తలెత్తుతున్నాయి.

శృంగవరపుకోట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఎప్పటి నుంచో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాసులిస్తే కళ్లు మూసుకుని పనిచేస్తారన్న అపవాదు ఉంది. ఎటువంటి ధ్రువపత్రమైనా ఇక్కడ తయారుచేసి చలామణి చేస్తారన్న పేరు ఉంది. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు ఇట్టే తయారుచేసే వ్యక్తులు ఇక్కడ చక్రం తిప్పుతున్నారు. ప్రధానంగా కొందరు దాక్యుమెంటర్లు కీ రోల్ పోషిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. క్రయవిక్రయ దారులకు, అధికారులకు మధ్య కొందరు దళారులు రంగ ప్రవేశం చేసి తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లు కానిచ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్థాయిలో రెవెన్యూ నిబంధన ఫోర్జరీ సంతకాలతో నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. అటు చిరుద్యోగులుగా ఉన్న తాము బలైపోతామని రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోని రెండు శాఖలు : స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అసైన్డ్ భూములకు జిరాయితీ సర్వే నంబర్లు వేసి రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని చాలా మంది బాధితులు ఫిర్యాదుచేశారు. ఈ నేపథ్యంలో రెండు నెలల కిందట జిల్లా స్థాయిలో, రిజిస్ట్రేషన్ శాఖ అధికారి తనిఖీ చేపట్టారు. అప్పట్లో గ్రామ రెవెన్యూ అధికారి ఫిర్యాదుపై దర్యాప్తు జరిగి ఉంటుందని భావించారు. కానీ జిల్లా అధికారి ఏం మాట్లాడకుండా వెళ్లిపోయారు. వాస్తవానికి ఓ బాధిత గ్రామస్థాయి అధికారి వచ్చి నేరుగా ఫిర్యాదుచేయడంతో దీనిపై అంతే వేగంగా దర్యాప్తు ఉంటుందని అంతా భావించారు. కానీ సొంత శాఖ అధికారి బాధితుడైనా రెవెన్యూ శాఖ పట్టించుకోలేదు. అలాగని తమ శాఖపై ఆరోపణలు వచ్చాయని స్థాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ పట్టించుకున్న పాపాన పోలేదు. అటు ఫోర్జరీ సంతకం చేటు తెస్తుందని.. ఇటు నేరుగా ఫిర్యాదు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి వ్యతిరేకమయ్యానని బాధిత రెవెన్యూ అధికారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలని కోరుతున్నారు.

దర్యాప్తు చేస్తున్నాం : ఫోర్జరీ ధ్రువపత్రాలపై శాఖాపరంగా దర్యాప్తు చేపడుతున్నాం. తన సంతకాన్ని ఫోర్జరీ చేశారని రెవెన్యూ అధికారి ఫిర్యాదు చేయడం వాస్తవమే. దీనిపై కలెక్టర్ విచారణకు ఆదేశించారు. పూర్తిస్థాయిలో వివరాలు తెలుసుకుంటున్నాం, బాధ్యులపై చర్యలు తప్పవు.

టీడీపీ కండువా కప్పుకున్న గవరంపేట వైసీపీ కార్యకర్తలు

జిల్లాలోని బుట్టాయగూడెం మండలం గవరంపేట గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు.పశ్చిమగోదావరి: జిల్లాలోని బుట్టాయగూడెం మండలం గవరంపేట గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. టీడీపీ నియోజకవర్గం కన్వీనర్ బొగం శ్రీనివాసులు వారికి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొగం మాట్లాడుతూ... పార్టీలో కష్టపడి పనిచేసి రాబోయే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని అన్నారు. పార్టీలో అందరికీ సముచిత స్థానం ఉంటుందని స్పష్టం చేశారు. కష్టపడి పనిచేసే ప్రతిఒక్కరికీ గుర్తింపు ఇచ్చే బాధ్యత వ్యక్తిగతంగా తీసుకుంటానని అన్నారు.

కట్టం చిన్నలక్ష్మి, కట్టం లక్ష్మీదేవి, కొర్రా వీరమ్మ, కొర్రా గంగమ్మ, కుంజ లక్ష్మి, కొర్ర దుర్గమ్మ, కట్టం సుబ్బలక్ష్మి, కొర్ర గంగాదేవి, కొర్ర బొజ్జమ్మ, మడకం ముత్యాలమ్మ, కట్టం మేరీ, కట్టం రాజమ్మ, పాయం వెంకమ్మ, కొర్ర రాముడు, మడకం మూలయ్య, కట్టం చిన్నయ్య, కట్టం బెల్లారావు, కట్టం దుర్గారావు, మడకం దుర్గారావు, కొర్ర బుచ్చిరాజు, ఉడత కన్నయ్య, మడకం శింగరాజు, మల్లి రాము టీడీపీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సున్నం నాగేశ్వరరావు, నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు మడకం రామకృష్ణ, దువ్వెల సంకురు, యూకేపీ బాబు, దువ్వెల దుర్గారావు, కేసిరి ఆదినారాయణ, చిలకముడి సుధాకర్, పనుమర్తి భీమేశ్వరరావు, బొబ్బర ఎలిషా, గార్లు తదితరులు ఉన్నారు.

కమిటీ హాల్ కట్టా వేసి పంచెం కార్యక్రమాలతో వైసీపీ నేతలు

ఏలూరు: రాష్ట్రంలో రోజురోజుకీ వైసీపీ నాయకుల ఆగడాలు పెరిగిపోతున్నాయి. పల్లె, పట్టం అనే తేడా లేకుండా వైసీపీ నాయకులు ఎక్కడకక్కడ దాడులకు తెగబడుతూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారు. ఈ క్రమంలోనే జిల్లాలోని ద్వారకాతిరుమల మండలం గుండుగోలనుకుంటలో ఓ వైసీపీ నాయకుడి ఆగడాలు మితిమిరాయి. ప్రభుత్వ స్థలంతో పాటు అక్కడ ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హాల్‌ను కబ్జా చేశాడు. అంతటితో ఆగకుండా అదే స్థలంలో దర్జాగా పందెం పుంజుల పెంపకాన్ని చేపట్టాడు. ఇదేంటని అడిగిన వారిపై దాడులకు తగబడుతూ భయాందోళనకు గురిచేస్తున్నాడు. అయితే ఇంత జరుగుతున్నప్పటికీ అధికారులు గానీ, అధికార పార్టీ నేతలు గాని పట్టించుకోపడం లేదు. దీంతో స్థానికులు ఏం చేయాలో తెలియక అయోమయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

స్థానిక పంచాయతీలో 7వ వార్డు మెంబర్ కుమ్మరి రమేష్ స్థానిక ఎస్సీ పేటలో కమిటీ హాల్, అలాగే దాని చుట్టూ ఉన్న స్థలాన్ని కబ్జా చేశారు. ఆ స్థలం చుట్టూరు గ్రీన్ మ్యాట్ కట్టి అందులో పందెం పుంజులను పెంచుతున్నారు. ఎవరైనా ఇదేమిటి అని అడగడానికి వెళితే "నేను అధికార పార్టీ నాయకుడిని, నన్ను ఎవరు ఏమీ చేయలేరని, మీ దిక్కున చోట చెప్పుకోండి" అంటూ బెదిరిస్తూ దాడులకు తెగబడుతున్నారు. పంచాయతీకి చెందిన ప్రభుత్వ స్థల కబ్జాపై స్థానిక పంచాయతీ సెక్రటరీ, సర్పంచుకు ఫిర్యాదు చేసినప్పటికీ వారెవరు కనీసం అటువైపుగా కూడా రాని పరిస్థితి. తప్పని చెప్పాల్సిన అధికార పార్టీ నేతలు కూడా అతనికి అండదండలు ఇస్తూ స్థానికులను భయాందోళన గురి చేస్తున్నారు.

ప్రధాని మోదీకి శైలజానాథ్ బహిరంగ లేఖ



విజయవాడ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఏపీసీసీ అధ్యక్షులు సాకే శైలజానాథ్ బహిరంగ లేఖ రాశారు. ప్రత్యేక హోదా, ఏపీ అభివృద్ధికి ఇచ్చిన హామీలపై ప్రకటన చేయాలని లేఖలో ప్రశ్నించారు. ఏపీకి ప్రత్యేక హోదాను ప్రధాని మోదీ అటకెక్కించారని అన్నారు. విభజన హామీలు విస్మరించి ఏపీకి నిధులివ్వకుండా వెనక్కి నెట్టిన ఘనత మోదీకే దక్కుతుందని తెలిపారు. ఏపీకి మోదీ చేసిన అన్యాయాన్ని ప్రజలు మరిచిపోరని సాకే శైలజానాథ్ లేఖలో పేర్కొన్నారు.

లబ్ధిదారులు అంతా సకాలంలో ఇల్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్లాట్లు రీసైజింగ్ రద్దు అయిన లేఅవుట్లలో ఇల్ల స్థలాలు కోలోయిన లబ్ధిదారులకు తప్పక స్థలం సేకరించి ఇల్ల స్థలాలు కేటాయించెలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న నవ రత్నాలు పేదలు అందరికీ ఇల్లు పథకంలో భాగంగా పార్వతీపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో సుమారుగా 8 వేల పై చిలుకు లబ్ధిదారులు ఇల్ల నిర్మాణాలు ప్రారంభం చేసుకుని వివిధ దశల్లో పనులు జరుగుతుండగా అందులో ప్రధానంగా పార్వతీపురం పురపాలక సంఘంలో సుమారుగా 3133 మంది లబ్ధిదారులకు ఇల్ల పట్టాలను, 1900 కొత్త ఇల్లు మంజూరు చేయగా ఇంత వరకు సుమారుగా 900 ఇల్ల నిర్మాణాలు ప్రారంభం చేయగా ఇంకా మిగిలిన ఇల్ల నిర్మాణాలు త్వరిత గతిన ప్రారంభం చేసేలా ఈరోజు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, ఎమ్మెల్యే అలజంగి జోగారావు సమక్షంలో జిల్లా అధికారులు డి ఆర్ ఓ, ఆర్ డి ఓ, మున్సిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు చైర్ పర్సన్, ముఖ్య నాయకులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది.జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యంగా 17 జగనన్న లేఅవుట్ లలో ప్లాట్లు రీసైజింగ్ చేసినప్పుడు 550 మంది లబ్ధిదారులు తమ ప్లాట్లను కోల్పోవడం జరిగింది అని అలానే నర్సిపురం లేఅవుట్ రద్దు చేయడం వలన 694 మందికి కలిపి వేరే చోట ప్రభుత్వ స్థలం సేకరించి ఇల్ల స్థలాలు కేటాయించాలి అని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగినది. ప్రభుత్వ ఆశయం ప్రతీ ఒక్క లబ్ధిదారులు పక్కగా ఇల్లు నిర్మాణం చేసుకోవాలన్నదే ప్రధాన ఆలోచన అని అందుకు అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగం నుంచి ప్రోత్సహం అందించాలి అని తెలిపారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇల్ల స్థలాలు, ఇల్లు మంజూరు కాబడిన లబ్ధిదారులు అంతా తప్పకుండా ఇల్ల నిర్మాణం చేసి తీరాలని లేని యెడల అవి రద్దు చేసి మిగిలిన లబ్ధిదారులకు కేటాయించడం జరుగుతుంది.

ఈ విశయం సచివాలయంల వారీగా మున్సిపల్ కమిషనర్, రెవిన్యూ అధికారులు లబ్ధిదారులు అందరికీ అవగాహన కల్పించి తదుపరి చర్యలు తీసుకోపడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యే గారితో పాటు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ కుమార్, ఆర్ డి ఓ వెంకట్రావు, డి ఆర్ ఓ, మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్, పార్టీ అధ్యక్షులు, ఫ్లోర్ లీడర్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ కార్తీక మహాపురాణం

(నిత్య పారాయణ గ్రంథము)

ఇరువదియవరోజు పారాయణము

నవమాధ్యాయము

వృత్ర చక్రవర్తి అడుగుచున్నాడు: "దేవర్షి! తులసిని స్థాపించి ఆ మండపంలోనే ముందుగా విష్ణు పూజ చేయాలని సెలవిచ్చావు. పైగా తులసిని 'హరిప్రియా - విష్ణువల్లభా' వంటి పేరులతో సంబోధించావు. శ్రీవారికి అంతటి ప్రియకరమైన ఆ తులసి మహాత్మ్యాన్ని వివరించు. "

నారదుడు చెబుతున్నాడు శ్రద్ధగా విను. పూర్వమొకానొకసారి, ఆంధ్రుడు సమస్త దేవతాపురసమేతుడై శివదర్శనార్థం కైలాసానికి వెళ్లాడు. ఆ సమయానికి శివుడు బేతాళ రూపి వున్నాడు. ఒక మహాదంష్ట్రా నేత్రాలతో మృత్యు భయంకరంగా వున్న ఆ స్వరూపాన్ని శివునిగా గుర్తించలేక ఈశ్వరుడు ఎక్కడున్నాడు? ఏం చేస్తున్నాడు? ' అంటూ ఆయుననే ప్రశ్నించసాగాడు ఇంద్రుడు. కాని, ఆ పురుషోత్తముడు జవాబియని కారణంగా నిన్ను శిక్షిస్తున్నాను. ఎవడు రక్షిస్తాడో చూస్తను' అంటూ తన వజ్రాయుధంతో అతని కంఠ సీమపై కొట్టినాడు. ఆ దెబ్బకు ఆకారకారుడి కంఠం కమిలి నల్లనయ్యుండినా ఇంద్రుడి వజ్రాయుధం మాత్రం బూడిదై పోయింది. అంతటితో ఆ భీషణ మూర్తి నుండి వచ్చే తేజస్సు దేవేంద్రుణ్ణి కూడా దగ్ధం చేసేలా తోచడం తో, దేవగురువైన బృహస్పతి ఆ బేతాళ స్వరూపం శివుడేనని గ్రహించి, ఇంద్రుడి చేత అతనికి మొక్కించి. తాని విధంగా శాంతి స్తోత్రం చేశాడు.

బృహస్పతి కృత బేతాళ శాంతి స్తోత్రం

శ్లో ॥ నమో దేవాది దేవాయ త్వంబరాయ కపరి నే
త్రిపురఘ్నాయ శర్వాయ నమోఢ కనిపనే ఎఎ
శ్లో ॥ విరూపా యాదిరూపాయ బ్రహ్మరూపాయ
శంభవే
యజ్ఞ విధ్వంసకర్త్రై యూనాం ఫలదాయినే ॥
శ్లో॥ కాలాంత కాలకాలాయ కాలభోగి ధరాయచ

నమో బ్రహ్మ శిలోహంత్రే, బ్రహ్మణ్యాయ నమో నమః ॥

బృహస్పతి ఈ విధంగా ప్రార్థించడంతో శాంతించిన శివుడు - త్రిలోక నాశకమైన తన త్రినేత్రాగ్నిని ఉపసంహరిం చేందుకు నిశ్చయించి - 'బృహస్పతీ! నా కోపం నుంచి ఇంద్రున్ని బ్రతికించినందుకుగాను ఇక నుంచి నువ్వు 'జేవ' అనే పేరుతో ప్రఖ్యాతి పొందుతావు, నీ స్తోత్రం నన్ను ముగ్ధున్ని చేసింది. ఏదైనా వరం కోరుకో అన్నాడు. ఆ మాట మీద బృహస్పతి - "హే శివా! నీకు నిజంగా సంతోషము కలిగితే మళ్లీ అడుగుతున్నాను - త్రిదివేశుని త్రిలోకాలను కూడా నీ మూడో కంటే మంట నుంచి రక్షించు.

నీ పాలాగ్ని జ్వాలలను శాంతింపజెయ్యి, ఇదే నా కోరిక' అన్నాడు. సంతసించిన సాంబశివుడు - 'వాదస్పతీ! నా మూడో కంటి నుండి వెలువరించిన అన్ని వెనక్కి తీసుకోదగినవి కాదని తెలుసుకో. అయినా నీ ప్రార్థనను మన్నించి, అగ్ని లోకదహనం చేయకుండా వుండేందుకుగాను సముద్రంలోనికి చిమ్మేస్తున్నాను' అని చెప్పాడు. చెప్పినట్లే చేశాడు శివుడు. ఆ అగ్ని గంగా సాగర సంగమానుబడి - బాలక రూపాన్ని ధరించింది.. పుడుతూనే ఏడ్చింది. ఆ ఏడుపు ధ్వనికి స్వర్గాది సత్యలోక పర్యంతం చెవుడు పొందింది. ఆ రోదన వినిన బ్రహ్మ పరుగు పరుగున సముద్రుడి వద్దకు వచ్చి - 'ఈ అద్భుత శిశువు ఎవరి పుత్రుడ'ని అడిగాడు. అందుకు సముద్రుడాయనకు నమస్కరించి - 'గంగా సంగమంలో జన్మించాడు గనక ఇతను నా కుమారుడే. దయ చేసి దీనికి జాత కర్మాది సంస్కారాలను చేయు 'మని కోరాడు. ఈ మాటలు జరిగే లోపలే ఆ కుర్రాడు బ్రహ్మ గతాన్ని పట్టుకొని ఊగులాడసాగాడు. వాడి పట్టు నుంచి తన గెడ్డం వదిలించుకొనేందుకు బ్రహ్మకు కళ్లనీళ్ల పర్యంతమైంది. అందువల్ల ఏధాత 'ఓ సముద్రుడా నా కళ్ల నుంచి రాలి చిందిన నీటిని ధరించిన కారణంగా వీడు జలంధరుడనే పేర విఖ్యాతుడవుతాడు. సకల విద్యావేత్త, వీరుడూ అయి శివునిచే తప్ప ఇతరులకు వధించరాని వాడవుతాడు' అని దీవించి పట్టాభిషిక్తుణ్ణి చేశాడు. ఆ జలంధరుడికి, కాలనేమి కూతురైన బృందనిచ్చి పెళ్లి చేశాడు. రూప, వయో, బలవిలాసుడైన జలంధరుడు బృందను భార్యగా గ్రహించి, దానవాచార్యుడయిన శుక్రుని సాహాయ్యంతో సముద్రము నుండి భూమిని ఆక్రమించి స్వర్గంలా పాలించసాగాడు.

నవమోధ్యాయస్సమాప్తం

దశమాధ్యాయము

నారదుడు చెబుతున్నాడు. పూర్వం దైవోపహతమై పాతాళాది లోకాలలో దాగిన దానవ బలమంతా ఇప్పుడు జలంధరుణ్ణి ఆశ్రయించి, నిర్భయంగా సంచరింపసాగింది. ఆ జలం ధరుడు ఒకనాడు శిరోవిహీనుడైన రాహువుని చూసి - 'పీడిక తల లేదేమిటి? అని ప్రశ్నించిన మీదట శుక్రుడు, గతంలో జరిగిన క్షీరసాగర మథనం అమృతపు పంపకం. ఆ సందర్భంగా విష్ణువతని తల తెగనేయడం - ఇత్యాదిగా గల ఇతిహాసమంతా చెప్పాడు. అంతా విన్న సముద్ర తనయుడైన జలంధరుడు -

మండిపడ్డాడు. తన తండ్రియైన సముద్రుని మథించడం పట్ల చాలా మథనపడ్డాడు. ఘన్మరుడనే వాణి - దేవతల దగ్గరకి రాయబారిగా పంపాడు. వాడు - ఇంద్రుడి వద్దకు వెళ్ళి 'నేను రాక్షస ప్రభువైన జలంధరుడి దూతను, ఆయన పంపిన క్రిముఖాన్ని విను - ఇంద్రా! నా తండ్రియైన సముద్రుని పర్వతంతో మథించి అసహరించిన రత్నాలను అన్నింటిని వెంటనే నాకు అప్పగించు. "

అది విన్న అనురేంద్రుడు - 'ఓ రాక్షసదూతా! గతంలో నాకు భయపడిన లోక కంటకాలయిన పర్వతాలనీ, నా శత్రువులయిన రాక్షసుల్నీ ఆ సముద్రుడు తన గర్భంలో దాచుకున్నాడు. అందువల్లనే సముద్రమథనం చేయాల్సి వచ్చింది. ఇప్పటి మీ రాజులాగానే గతంలో శంఖుడనే సముద్రనందనుడు కూడా ఆహంకరించి ప్రవర్తించి నా తమ్ముడైన ఉపేంద్రుని చేత వధించబడ్డాడు. కాబట్టి సముద్ర మథన కారణాన్నీ దైవతగణ తిరస్కృతికి లభించబోయే ఫలితాన్ని కూడా మీ నాయకుడికి విన్నవించుకో...' అని చెప్పాడు.

ఘన్మరుడు జలంధరుడి దగ్గరకు వెళ్ళి మఘవుడు చెప్పిన మాటలను వినిపించాడు. మండిపడ్డ జలంధరుడు - మరుక్షణమే స్వర్గంపై సమరం ప్రకటించాడు. శుంభ నిశుంభాది సైన్యాధిపతులతో సహా దేవతలపై దండెత్తాడు. ఉభయ సైన్యాలవారూ ముసల పరిఘ బాణగదాద్యా యుధాలతో పరస్పరం ప్రహరించుకున్నారు. రథ, గజ, తురగాదిక శవాలతోనూ, రక్తప్రవాహాలతోనూ రణరంగం నిండిపోయింది. రాక్షసగురువైన శుక్రుడు మరణించిన రాక్షసులందర్నీ 'మృత సంజీవని విద్యతో బ్రతికిస్తూండగా - దేవ గురువైన బృహస్పతి అచేతనాలైన దేవ గణాలను, ద్రోణగిరి మీది దివ్యౌషధాలతో చైతన్యవంతం చేయసాగాడు. ఇది గ్రహించిన శుక్రుడు జలంధరుడికి చెప్పి ఆ ద్రోణగిరిని సముద్రములో పార వేయించాడు. ఎప్పుడయితే ద్రోణపర్వతం అదృశ్యమయిందో - అప్పుడు బృహస్పతి, దేవతలను చూచి, 'ఓ దేవతలారా! ఈ జలంధరుడు ఈశ్వరాంశ సంభూతుడు గాబట్టి, మనకు జయింప శక్యం కాకుండా వున్నాడు. అందువల్ల ప్రస్తుతానికి ఎవరిదారిన వాళ్లు పారిపోండి' అని హెచ్చరించాడు. అది వినగానే భయారులైన దేవతలందరూ కూడా యుద్ధరంగం నుంచి పారిపోయి మేరుపర్వత గుహంతరాళాలను ఆశ్రయించారు. అంతటితో విజయాన్ని పొందిన జలంధరుడు - ఇంద్రపదవిలో తాను పట్టాభిషిక్తుడై, శుంభ నిశుంభాదులను తన ప్రతినిధులుగా నిర్ణయించి పారిపోయిన దేవతలను బందీలను చేయడం కోసం - కొంత సైన్యంతో ఆ మేరు పర్వతాన్ని సమీపించాడు.

తొమ్మిదీ, పదీ అధ్యాయములు

ఇరువదియవ (బహుళ పంచమి) రోజు

పారాయణము సమాప్తము

నాన్‌వెజ్ తినని వారు వీటిని తింటే ప్రోటీన్ అందుతుందట..

ప్రోటీన్ అమైనా ఆమ్లాలతో తయారు చేయబడింది. ఇవి మన జీవితంలో కణాల పెరుగుదల, అభివృద్ధికి అవసరం. అవి మన శరీర నిర్మాణాన్ని మాత్రమే కాకుండా చర్మం, జుట్టును కూడా బాగు చేస్తాయి. మనం రోజూ హెల్దీగా ఉండాలంటే అవసరమైన ప్రోటీన్ని తీసుకోవాలి. దీంతో కండరాల బలం, కండరాల మాస్స్ పెంచుకోవచ్చు. ఎక్కువగా ప్రోటీన్ తీసుకోవడం వల్ల త్వరగా ఏదైనా సమస్య నుంచి బయటపడతారు. అందువల్ల నిపుణుల ప్రకారం మన బరువులో 450 గ్రాములకి 0.36 గ్రాముల ప్రోటీన్ తీసుకోవాలని చెబుతుంటారు. క్రమం తప్పకుండా బలహీనంగా, అలసటగా అనిపిస్తే, భోజనం చేసిన కాసేపటికే ఆకలిగా అనిపిస్తేమీకు ప్రోటీన్ తగినంతగా అందడం లేదని సంకేతాలు. కాబట్టి, మీరో రోజులో తగినంత ప్రోటీన్ తీసుకోవడం తప్పనిసరి.

మెంతి కూర.. ఎన్నో కూరగాయలు ఉన్నాయి. కూరగాయల్లో కార్బోహైడ్రేట్స్ తక్కువగా, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి. అయితే మెంతి వంట ఆకుకూరల్లో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. కేవలం 100 గ్రాముల మెంతి ఆకుల్లో 25 గ్రాముల ప్రోటీన్స్ ఉంటాయి. బచ్చలికూర, చిలగడదుంపలు వంటి ప్రోటీన్ లోడ్ కూరగాయలతో వంట చేసినప్పుడు అది రోజువారీ ప్రోటీన్ అవసరాన్ని తీరుస్తుంది.

క్వినోవా.. సూపర్ ఫుడ్గా ఫేమస్ అయిన క్వినోవా క్రమంగా ఇండియాలో ప్రోటీన్తో కూడిన, కొవ్వు తక్కువగా ఉండే హెల్దీ ఫుడ్గా గుర్తింపు పొందింది. ఒకటిన్నర కప్పుల వండిన క్వినోవాలో 13 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇది తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి షుగర్తో బాధపడేవారికి హెల్ప్ చేస్తుంది. వీటిలో డైటరీ ఫైబర్ కూడా ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచేందుకు సాయపడుతుంది.

పిస్తా..? మీరు నట్స్ ఇష్టపడితే.. 1 కప్పు రోస్ట్ చేసిన పిస్తాని తినొచ్చు. ఇందులో 26 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. కాబట్టి. ఇది మీకు గుడ్ న్యూస్. ఈ గింజల్లో కేలరీలు తక్కువగా ఉంటాయి. పగటిపూట హెల్దీ స్నాక్గా వీటిని తినొచ్చు. ఇది డైటరీ ఫైబర్, అసంతృప్త కొవ్వు, ఖనిజాలతో కూడా సమృద్ధిగా ఉంటుంది. బరువు తగ్గడంలో ఇది మరింత హెల్ప్ చేస్తుంది. హెల్దీ గట్ బ్యాక్టీరియాను ఇంక్రీజ్ చేస్తుంది.

పన్నీర్.. కేవలం 100 గ్రాముల కాటేజ్ చీజ్లో దాదాపు 19 గ్రాముల ప్రోటీన్ ఉంది. చికెన్ తినని వారు తమ పుడ్లో పనీర్ని తినొచ్చు. ఇది భారతీయ వంటల్లో ముఖ్య భాగం. మీ ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందించేందుకు పోషకాలు, ఖనిజాలు, శక్తితో నిండి ఉంది. ఇతర మూలాల నుండి తగిన మొత్తంలో ప్రోటీన్ పొందలేని శాకాహారులు ప్రత్యేకంగా పన్నీర్ని తినడం మంచిది.

సోయాబీన్.. ప్రోటీన్ పుష్కలంగా ఉన్న ఈ పుడ్డి వెజటేరియన్ మీట్ అని కూడా అంటారు. ఇది చాలా తక్కువగా కొవ్వు, కొలెస్ట్రాల్ లేకుండా ప్రోటీన్, విటమిన్ సికి గొప్ప మూలం. సోయా పెరుగు, సోయా పాలు, ఫ్రై చేసిన సోయా బీన్స్ మొదలైన రూపాల్లో లభిస్తుంది. 100 గ్రాములకు 38 గ్రాముల ప్రోటీన్ని కలిగి ఉంటుంది. శాకాహారులు, లాక్టోస్ అసహనం ఉన్నవారికి సోయా ప్రత్యామ్నాయం.

రాత్రి పూట ఈ ఆహారం తింటే.. విషంతో సమానం..!

మన ఆరోగ్యం.. మనం తీసుకునే ఆహారం మీద చాలా వరకు ఆధారపడి ఉంటుంది. అనారోగ్యకరమైన, పోషకాలు లేని ఆహారం తీసుకుంటే.. అనేక వ్యాధులు మనల్ని చుట్టుముడతాయి. పోషక ఆహారాన్ని.. అనుపుగాని సమయంలో తిన్నా అనారోగ్యాలు వచ్చే ప్రమాదం ఉండని నిపుణులు చెబుతున్నారు. ఆయుర్వేదంలో ఆహారం తీసుకోవడానికి కొన్ని నియమాలు ఉన్నాయి. ప్రతికూల సమయంలో ఆరోగ్యకరమైన ఆహారం తీసుకున్నా విషంలా పని చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా.. రాత్రి పూట తీసుకునే ఆహారంలో జాగ్రత్తలు పాటించాలని అంటున్నారు. ఆయుర్వేద నిపుణురాలు డాక్టర్ పరలక్ష్మి.. రాత్రి తినకూడని ఆహార పదార్థాల గురించి మనకు వివరించారు. రాత్రి భోజనానికి సంబంధించి.. ఆయుర్వేదంలో కొన్ని నియమాలు ఉన్నాయని అన్నారు. డిన్నర్లో తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలని సూచించారు. రాత్రి భోజనంలో నిర్లక్ష్యం వహిస్తే.. ఎసిడిటీ, కడుపులో మంట, అజీర్తి, నిద్రలేమి వంటి సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు.

పెరుగు.. పెరుగులో అనేక పోషకాలు ఉంటాయి. పెరుగులో శరీరానికి మేలు చేసే బ్యాక్టీరియా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచి, ఆరోగ్యాన్ని అందిస్తుంది. పెరుగులో ఉండే బ్యాక్టీరియా పొట్టకు మేలు చేస్తుంది. కానీ, రాత్రిపూట పెరుగు తినకూడదని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. పెరుగు.. హెవీగా ఉంటుంది, ఇది ఇది జీర్ణం కావడానికి సమయం పడుతుంది. ఏకారం, ఛాతీ టైట్గా ఉండటం వంటి సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుంది. పెరుగుకు చలువ చేసే గుణం ఉంది. ముఖ్యంగా శీతాకాలం రాత్రి పూట పెరుగు తింటే.. కఫం పెరిగే అవకాశం ఉంది.

వేయించిన ఆహారం వద్దు.. కొంతమంది రాత్రి పూట బజ్జీలు, పునుగులు, పకోడీ, పూరీ లాంటి.. నూనెలో వేయించి ఆహారం తింటూ ఉంటారు. రాత్రిపూట వేయించిన ఆహారం తీసుకుంటే.. ఆరోగ్యం క్షీణిస్తుంది. నూనెలో వేయించిన ఆహారం బరువుగా ఉంటుంది, ఇవి జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. అదే కాకుండా, వీటి కారణంగా శరీరంలో టాక్సిన్స్ పేరుకుపోతాయి. రాత్రి నూనె అధికంగా ఉండే ఆహారం తింటే.. బరువు పెరిగే ప్రమాదం ఉంది.

రెడ్ మీట్.. శీతాకాలంలో, రాత్రి భోజనంలో రెడ్ మీట్ తినడానికి ఎక్కువ మంది ఇష్టపడతారు. ఇది శరీరానికి వేడిని అందిస్తుంది. అయితే రెడ్ మీట్ హెవీగా ఉంటుంది. ఇది పిత్త, కఫా దోషాలను అసమతుల్యం చేస్తుంది. ఆయుర్వేదం ప్రకారం రాత్రిపూట రెడ్ మీట్ తినకూడదు.

పండ్లు.. పండ్లు ఎక్కువగా తింటే.. ఆరోగ్యానికి మంచిదని అందరికీ తెలుసు. కానీ రాత్రి పూట తింటే.. ఆరోగ్యానికి హాని చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి లైట్గా, పొట్టకు చల్లగా ఉంటాయి. రాత్రిపూట పండ్లు తింటే.. జలుబు, శ్వాసకోశ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

చిప్స్.. కొంతమంది రాత్రి నిద్రపోయే ముందు.. చిప్స్, ప్రాసెస్ చేసిన ఆహారం తినడానికి ఇష్టపడతారు. కానీ వీటి కారణంగా అనారోగ్యాలు వచ్చే ప్రమాదం ఉంది. ఈ ఆహార పదార్థాలలో ఉప్పు ఎక్కువగా ఉంటుంది. ఈ ఆహార పదార్థాలు కడుపును పాడు చేస్తాయి.

మూడు గంటల గ్యాప్ ఇవ్వండి.. ఆయుర్వేదం ప్రకారం, రాత్రిపూట తేలికపాటి పోషకాహారం తీసుకోవాలి. రాత్రి నిద్రపోయే మూడు గంటల ముందు భోజనం పూర్తి చేయాలని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. ఈ గ్యాపలో ఆహారం పూర్తిగా జీర్ణం అవుతుంది. శరీరానికి తగిన పోషకాలు లభిస్తాయి. ఈ నియమాలు పాటించకపోతే.. మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

టైప్2 డయాబెటిస్ ఉన్నవారు ఈ ఆహారాన్ని తింటే వారి రక్తంలో చక్కెర ఆటోమేటిక్‌గా తగ్గుతుందని మీకు తెలుసా?

టైప్ 2 డయాబెటిస్ విషయానికి వస్తే, చాలా మందికి ఇది జీవితాంతం వచ్చే వ్యాధి అని అపోహ ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ గురించి మీ నమ్మకాలన్నీ పూర్తిగా తప్పు. సరైన ఆహారం మరియు వ్యాయామం సహాయంతో పూర్తిగా రివర్స్ చేయవచ్చు.

మీరు టైప్ 2 డయాబెటిస్తో బాధపడుతుంటే, మీ ఆహారంలో భాగంగా ఉండాల్సిన కొన్ని ఆహారాలు ఉన్నాయి.

ఫైబర్ అధికంగా ఉండే సలాడ్ టైప్ 2 డయాబెటిస్ రోగులకు అధిక ఫైబర్ ఆహారం అవసరం. ఇది కాకుండా, ఫైబర్ ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది మరియు శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. మీరు మీ రోజువారీ ఆహారంలో ఫైబర్ అధికంగా ఉండే సలాడ్‌ను చేర్చుకోవాలి. మీ సలాడ్‌లో దోసకాయలు, టమోటాలు, క్యారెట్లు, బేబీ కార్న్ మరియు బచ్చలికూర మరియు బ్రోకలీ వంటి కొన్ని ఆకు కూరలు కూడా ఉంటాయి.

మెంతికూర లేదా మెంతులు టైప్ 2 డయాబెటిస్ పేషెంట్లకు మరో అద్భుత ఆహారం మెంతికూర, దీనిని 'మేథి థానా' అని కూడా అంటారు. అవి కరిగే ఫైబర్లో పుష్కలంగా ఉన్నందున మధుమేహాన్ని నిర్వహించడంలో సహాయపడతాయి, ఇది జీర్ణక్రియ మరియు కార్బోహైడ్రేట్ల శోషణను మందగించడం ద్వారా రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది. మెంతి గింజలను తినడానికి సులభమైన మార్గం ఏమిటంటే, దాని పొడిని తయారు చేసి మీ భోజనంలో చేర్చడం.

నేరేడు పండ్లు టైప్ 2 డయాబెటిస్ రోగులకు నేరేడు పండ్లు చాలా అవసరం. ఈ పండు ఇన్సులిన్ చర్య మరియు సున్నితత్వాన్ని పెంచుతుంది, ఇది అధిక రక్తంలో చక్కెరను తగ్గించడమే కాకుండా, దానిని నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది. మీరు వాటిని పచ్చిగా లేదా పెరుగుతో తినవచ్చు.

దాల్చిన చెక్క డయాబెటిస్ కేర్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనంలో దాల్చినచెక్క టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో గ్లూకోజ్ మరియు కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరుస్తుందని సూచించింది. దాల్చిన చెక్కలను నీటిలో ఉడకబెట్టడం ద్వారా లేదా మీ సాధారణ కప్పు టీలో చేర్చడం ద్వారా మీరు వాటిని సులభంగా మీ ఆహారంలో చేర్చుకోవచ్చు.

జాక్‌ఫ్రూట్ పిండి తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కారణంగా, జాక్‌ఫ్రూట్ గోధుమ పిండికి సరైన ప్రత్యామ్నాయం. టైప్ 2 డయాబెటిస్ విషయానికి వస్తే జాక్‌ఫ్రూట్ పిండి యొక్క చికిత్సా సామర్థ్యాన్ని అనేక అధ్యయనాలు మరియు పరిశోధనలు నిర్ధారించాయి. ఈ పిండితో మీరు చపాతీ, అప్పం, రోటీ మరియు కుకీలను కూడా సులభంగా తయారు చేసుకోవచ్చు.

ఏమి నివారించాలి? టైప్ 2 డయాబెటిస్ డైట్‌ల విషయానికి వస్తే, మీరు మీ ఆహారం నుండి వెంటనే తొలగించాల్సిన అనేక ఆహారాలు ఉన్నాయి. ఎలాంటి శుద్ధి చేసిన పిండిని తినవద్దు. మీరు వైట్ బ్రెడ్, పాస్తా, పిజ్జాలు, వైట్ రైస్ మరియు కొన్ని క్యాన్డ్ మరియు ప్రాసెస్ చేసిన ఆహారాలు వంటి శుద్ధి చేసిన ఆహారాలకు దూరంగా ఉండాలి, ఎందుకంటే అవి మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి.

మీ శరీరంలో కొవ్వు అధికంగా పేరుకుపోతుంటే ఈ లక్షణాలు కనిపిస్తాయి

బాడీలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నప్పుడే దీని లక్షణాలు శరీరంపై కనిపిస్తాయి. శరీరంలో కొవ్వు అధికంగా పేరుకుపోతేనే అధికంగా బరువు పెరుగుతారు. అందువల్ల శరీరంలో కొవ్వు పేరుకుపోతున్నప్పుడే జాగ్రత్తలు తీసుకుంటే.. అధికంగా బరువు పెరగకుండా ఉంటారు. అయితే శరీరంలో కొవ్వు అధికంగా పేరుకుపోతుంటే.. ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో తెలుసా..? రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. ఇది రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుంది. నేరుగా గుండెను ప్రభావితం చేస్తుంది.

కొలెస్ట్రాల్ అనేది హార్మోన్లు మరియు కణాల ఉత్పత్తికి శరీరానికి అవసరమైన కొవ్వు పదార్థం, కానీ అన్ని కొలెస్ట్రాల్ లిపిడ్లు మన ఆరోగ్యానికి మేలు చేయవు. శరీరంలో అధికంగా కొవ్వు పేరుకుపోతుంటే జీర్ణక్రియ మందగిస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. అజీర్ణ సమస్య వస్తుంది. అలాగే గ్యాస్, మలబద్ధకం ఇబ్బందులకు గురి చేస్తాయి. మీకు ఈ సమస్యలు సడెన్‌గా వస్తే.. మీ బరువు ఒకసారి చెక్ చేసుకోండి. దీంతో బరువు పెరుగుతున్నది, లేనిదీ అర్థమవుతుంది. బరువు పెరుగుతుంటే గనుక వెంటనే తగ్గించుకునే ప్రయత్నం చేయండి. లేదంటే ముందు ముందు ఇంకా సమస్యగా మారుతుంది.

రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. ఇది రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుంది మరియు నేరుగా గుండెను ప్రభావితం చేస్తుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడం మొదలవుతుంది కాబట్టి, ప్రమాదం కూడా పెరుగుతుంది. రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడం వల్ల రక్తనాళాలు పాక్షికంగా అడ్డంకి ఏర్పడి శరీర అవయవాలకు అవసరమైన ఆక్సిజన్ అందదు.

శరీరంలో అధికంగా కొవ్వు పేరుకుపోతే జీర్ణాశయం గ్యాస్ అధికంగా ఉత్పత్తి అవుతుంది. దీంతో పదే పదే త్రేన్పులు వస్తుంటాయి. కొందరికి పుల్లని త్రేన్పులు కూడా వస్తాయి. ఇది ఇంకా ఎక్కువైతే గుండెల్లో మంటగా అనిపిస్తుంది. అధిక కొవ్వు కారణంగా కళ్ల కింద తెల్లని మచ్చలు కనిపిస్తుంటాయి. మొటిమలు వస్తాయి. శరీరంలో అక్కడక్కడా పొక్కుల మాదిరిగా బొబ్బలు వస్తుంటాయి. అవి నొప్పిని కలిగిస్తుంటాయి. అధిక కొవ్వు కారణంగా రక్త నాళాల్లో కొవ్వు రక్త ప్రసరణకు అడ్డు పడుతుంది. దీంతో రక్త సరఫరా సరిగ్గా జరగదు. ఫలితంగా శరీరంలోని అన్ని అవయవాలకు ఆక్సిజన్, పోషకాలు చేరవు. దీంతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వస్తాయి.

కొలెస్ట్రాల్ పెరిగిన వెంటనే పాదాలలో వాపు వస్తుంది. మొత్తం పాదాలు, కాళ్లు లేదా అరికాళ్ళ వాపు అధిక కొలెస్ట్రాల్ యొక్క ప్రమాదకరమైన లక్షణం. దీని వెనుక ఒకే ఒక కారణం ఉంది, అంటే రక్త నాళాలు కుంచించుకుపోవడం వల్ల కాళ్ల నుంచి రక్తం తిరిగి గుండెకు చేరడం కష్టమవుతుంది. బలహీనమైన రక్త ప్రసరణ కారణంగా, పాదాలలో ద్రవం పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. కొన్నిసార్లు వాపు ప్రాంతంలో గట్టిగా మారుతుంది. పాదాలు లేదా మడమలో నొప్పి, కదిలించాలంటే కష్టంగా ఉంటుంది. మడమల పగుళ్లు ఏర్పడుతుంటాయి. ఈ లక్షణాలు ఎవరిలో అయినా ఉంటే వెంటనే దాన్ని అనుమానించాల్సిందే. దీని వల్ల శరీరంలో కొవ్వు పేరుకుపోతుందని తెలుసుకోవాలి.

ఆస్తమా రోగులకు అలెర్ట్.. చలికాలంలో వీటిని అసలు తినకూడదు

ఇతర సీజన్లతో పోల్చుకుంటే శీతాకాలంలో అందం, ఆరోగ్యం విషయంలో కొంచెం జాగ్రత్తగా ఉండాలి. వాతావరణంలోని అనూహ్య మార్పులు మన ఆరోగ్యానికి తీవ్ర ప్రతిబంధకంగా మారుతాయి. అందుకే ఈ సీజన్‌లో ఆరోగ్యం పరంగా మరింత జాగ్రత్తగా ఉండాలంటున్నారు వైద్య నిపుణులు. ముఖ్యంగా ఆస్తమా నిపుణులు మరింత అలెర్ట్గా ఉండాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా ఈ సీజన్‌లో ఆస్తమా రోగులు శ్వాస తీసుకోవడంలో చాలా ఇబ్బంది పడతారు. ఈ సీజన్‌లో ఆస్తమా రోగుల శ్వాసనాళాలు ఉబ్బిపోవడం వల్ల ఈ సమస్యలు తరచూ ఎదురవుతుంటాయి. ఫలితంగా జలుబు, దగ్గు, ఫ్లూ వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. ఈ పరిస్థితుల్లో ఆస్తమా రోగులు తమను తాము ప్రత్యేకంగా చూసుకోవాలి. అలాగే ఆహారం విషయంలోనూ కొన్ని నియమాలు పాటించడంతో పాటు కొన్ని ఫుడ్స్‌కు దూరంగా ఉండాలి. ముఖ్యంగా ఆస్తమా రోగులు చలికాలంలో చల్లని, పుల్లని పదార్థాలకు దూరంగా ఉండడం మేలు. ఐస్ క్రీం, చల్లటి నీరు, నిమ్మకాయ, పచ్చి పెరుగు మొదలైన వాటిని తీసుకోవడం వల్ల ఉబ్బసం సమస్యలు తీవ్రతరం అవుతాయి. దగ్గు సమస్యలు కూడా బాగా ఇబ్బంది పెడతాయి.

టీ, కాఫీలకు దూరంగా.. చాలా మంది చలికాలంలో కప్పుల కొద్దీ టీలు, కాఫీలు లాగేస్తుంటారు. శీతాకాలంలో, ఒక కప్పు టీ లేదా కాఫీ శరీరాన్ని వేడి చేస్తుంది, అయితే ఆస్తమా రోగులు ఎక్కువగా టీ లేదా కాఫీని తాగకూడదు. ఎందుకంటే టీ లేదా కాఫీ ఆస్తమా రోగుల సమస్యను మరింత పెంచుతుంది. నిజానికి టీ, కాఫీలు తాగడం వల్ల గ్యాస్ సమస్యలు వస్తాయి. ఇది ఆస్తమా సమస్యలను మరింత పెంచుతుంది. ఇక డైట్ విషయానికొస్తే.. వీరు పప్పులు, కూరగాయల్లో లవంగాలు, అల్లం, వెల్లుల్లి, కరివేపాకు, దాల్చినచెక్కను భాగంగా చేసుకోవాలి. మెంతికూర తినడం కూడా అలవాటు చేసుకోవడం మంచిది. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అల్లం టీని రోజుకు రెండుసార్లు తాగాలి. అయితే పాలు లేకుండా టీ తాగడం మరీ మంచిది.

కోడిగుడ్లతో కలిపి వీటిని పొరపాటున కూడా తీనకూడదట..!

మనం తినే ఆహారం మంచిదైతే మన ఆరోగ్యం బాగుంటుంది. ఎందుకంటే మనం తీసుకునే ఆహారం నేరుగా మన ఆరోగ్యం, శరీరంపైన ప్రభావం చూపిస్తుంది కనుక. ఆహారం అలవాట్లలో మనకు తెలిసో, తెలియక్కో ఏమైనా పొరపాటు చేసినట్లయితే.. దానికి తగిన మూల్యం కూడా చెల్లించుకోక తప్పదు. కొన్ని రకాలు ఆహార పదార్థాలు తీసుకున్నప్పుడు వచ్చే సైడ్ ఎఫెక్ట్స్ కూడా అలాంటివే. అయితే, ఏదైనా ఆహార పదార్థలను కలిపి తినడం వల్ల..ఆది మీ శరీరానికి హాని చేస్తుంది. ఆయుర్వేదం ప్రకారం, ఈ తప్పుడు ఆహార సంకలనాలు మీ జీర్ణవ్యవస్థకు సమస్యలను కలిగిస్తాయి, ఇది అలసట, ఏకారం, పేగు వ్యాధులకు దారితీస్తుంది. అలాంటి ఆహార పదార్థల్లో ముఖ్యమైనది గుడ్లు..గుడ్డుతో పాటు కలిపి తినకూడని కొన్ని ఆహారపదార్థాలు ఉన్నాయి. వాటి గురించి తప్పక తెలుసుకోవాలి..

గుడ్లు చాలా ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. అది అందరికీ తెలిసిన విషయమే. అయితే, చాలా మంది అల్పాహారం నుండి రాత్రి భోజనం వరకు గుడ్లు తినడానికి ఇష్టపడతారు. గుడ్లు ప్రొటీన్ల స్టోర్‌హౌస్‌గా చెబుతారు. అంతేకాదు.. శరీరాన్ని ఫిట్‌గా ఉంచడంలో కూడా సహాయపడతాయి. ప్రతి వ్యక్తి శరీర బరువును బట్టి మనం ప్రొటీన్ తీసుకోవాలి. అంటే, 60 కిలోల బరువున్న వ్యక్తికి రోజుకు 60 గ్రాముల ప్రొటీన్ అవసరం. కాబట్టి ప్రొటీన్లు అధికంగా ఉండే గుడ్లు తినడం వల్ల ఈ లోపాన్ని భర్తీ చేసుకోవచ్చు. అయితే గుడ్లతో తినకూడని ఆహారాలు చాలా ఉన్నాయని మీకు తెలుసా? గుడ్లతో పాటు అలాంటి ఆహారాలు తినడం ఆరోగ్యానికి హానికరం.

టీతో పాటు గుడ్డు తినకూడదు.. కోడిగుడ్డు నుంచి తయారైన ఉత్పత్తులను తిన్న తర్వాత.. అది జీర్ణం కావడానికి కొందరు టీ తాగుతుంటారు. కానీ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ అలవాటు మీ శరీరానికి చాలా హానికరం. గుడ్డు తిన్న తర్వాత టీ తాగడం వల్ల మలబద్ధకం ఏర్పడుతుంది.

చక్కెర, గుడ్డు కలిపి తినవద్దు.. గుడ్లు, చక్కెర ఎప్పుడూ కలిసి ఉండని పదార్థాలు. చక్కెరతో గుడ్లు ఎప్పుడూ తినవద్దు. మీరు గుడ్లు, చక్కెరను కలిపి ఉడికించినట్లయితే, రెండింటి నుండి విడుదలయ్యే అమైనో అమ్లాలు శరీరానికి విషపూరితం కావచ్చు. ఈ కలయిక కారణంగా, మీరు రక్తం గడ్డకట్టడానికి సంబంధించిన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాలసి ఉంటుంది.

గుడ్డు, చేపలను ఒకేసారి తినవద్దు.. ఉడకబెట్టిన గుడ్లు, చేపలతో తినడం శరీరానికి చాలా హానికరం. అందుకే గుడ్లు, చేపలు కలిపి ఎప్పుడూ తినకూడదని అంటారు. ఈ కలయిక వల్ల అలర్జీలతో పాటు అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

గుడ్డు,చీజ్ కలిపి తినవద్దు.. గుడ్లు, పనీర్ రెండూ ప్రొటీన్ కలిగిన మంచి వనరులు. కానీ, వాటిని కలిపి తినడం వల్ల మీ జీర్ణక్రియకు హాని కలుగుతుంది. కాబట్టి గుడ్డు, పనీర్ కలిపి తినకుండా జాగ్రత్తపడాలి.

గుడ్డు, సోయా పాలు కలిపి తినవద్దు.. సోయా పాలు అనేక ప్రయోజనాలతో కూడిన ఆహార ఉత్పత్తి. అయితే గుడ్డు, సోయా పాలు కలిపి తినడం మంచిది కాదు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, వీటిని కలిపి తింటే ప్రొటీన్ శోషణ నిరోధిస్తుంది.

నవాజ్ షరీఫ్‌కు దౌత్య పాస్‌పోర్ట్

పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ స్వదేశానికి వెళ్లడానికి ద్వారాలు తెరుచుకొంటున్నాయి. 2019 నుంచి ఆయన లండన్‌లో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు తాజాగా పాకిస్థాన్ ప్రభుత్వం దౌత్య పాస్‌పోర్టును జారీ చేసింది. ఈ విషయాన్ని పాక్ మీడియా వెల్లడించింది. పీఎంఎల్ ఎన్ నేతృత్వంలోని పాక్ ప్రభుత్వం నవాజ్ షరీఫ్ ఐదేళ్లు ఉండేలా ఈ పాస్‌పోర్టు జారీ చేసినట్లు ఆయన కుటుంబ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఆయన స్వదేశానికి వచ్చేందుకు అవకాశం లభించింది. ఇటీవల పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మంత్రులతో కలసి లండన్ వెళ్లారు. అక్కడ ఆయన నవాజ్‌షరీఫ్‌తో భేటీ అయ్యారు. ఆ తర్వాత ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి.

ఈ ఏడాది ఫిబ్రవరిలో పాకిస్థాన్ ఇంటీరియర్ మంత్రిత్వశాఖ నవాజ్‌కు మూడేళ్ల కాలవ్యవధితో సాధారణ పాస్‌పోర్టు జారీ చేసింది. కానీ, దీనిపై నవాజ్ అసంతృప్తితో ఉన్నారు. ఆయన ఎప్పటి నుంచో ఉన్న దౌత్య పాస్‌పోర్టు గడువు తీరిపోయింది. దానిని ఇమ్రాన్‌ఖాన్ ప్రభుత్వం మాత్రం పునరుద్ధరించలేదు. ఆ ప్రభుత్వం నవాజ్‌పై పలు అవినీతి కేసులను నమోదు చేసింది. ఈ నేపథ్యంలో 2019 నవంబర్‌లో నవాజ్ లండన్ వెళ్లిపోయారు. దాదాపు మూడేళ్ల తర్వాత ఆయన పాకిస్థాన్‌కు వచ్చేందుకు సిద్ధమయ్యారు. ఇమ్రాన్ ప్రభుత్వం కూలిపోయిన తర్వాత షెహబాజ్ ప్రభుత్వం పాస్‌పోర్టు ఇవ్వడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది.

13 న పూర్వ విద్యార్థుల కలయిక

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13 వ వార్డు ముడసర్లోవ పార్క్ లో ఈ నెల 13 న ఆదివారం ఉదయం లంకపల్లి బుల్లయ్య కాలేజి 91 - 96 చదువుకున్న పూర్వపు విద్యార్థులు కలుసుకునేందుకు విద్యార్థుల సంఘం ప్రతినిధులు సన్నాహాలు చేస్తున్నారు . విద్యార్థులు అందరూ హాజరు కావాలని కోరారు . ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు , మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజలకు ఎల్ల వేళలా వైద్యం అందుబాటులో ఉంచుటకు చర్యలు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రజలకు ఎల్ల వేళలా వైద్యం అందుబాటులో ఉంచుటకు చర్యలు తీసుకుంటున్నామని ప్రజా ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డా .వి.రామిరెడ్డి అన్నారు. గురువారం ఒక దిన పత్రికలో "వైద్యం దైన్యం" అనే వార్తపై ఆయన శుక్ర వారం ఒక ప్రకటన విడుదల చేశారు. వార్తపై స్పందిస్తూ రాష్ట్ర%శీ%లో ఖాళీగా ఉన్న 873 వైద్యాధికారుల పోస్టులు శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ఖాళీ వున్న పోస్టులు దఫదఫాలుగా కౌన్సిలింగ్ చేసి అనర్హ గల, ఎం.బి.బి.యస్ అర్హత వున్న అభ్యర్థులను గిరిజన, మైదాన ప్రాంతాలలో నియమించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. భర్తీ కానీ కొన్ని ఖాళీలను నవంబరు 9, 10 తేదీల్లో కౌన్సిలింగ్ చేసి నియమించామని ఆయన చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న కొంత మంది వైద్యులు ఉన్నత చదువులకు ఎంపిక కావడం, వారి స్థానంలో వైద్యులను నియమించడం జరిగిందని తెలిపారు. కొత్తగా నియమించిన వైద్యులు చేరిన తరువాత మాత్రమే ఉన్నత విద్య కోసం వెళ్ళే వైద్యులను రిలీవ్ చేయమని జిల్లా వైద్యాధికారులను ప్రాతఫూర్వకంగా ఆదేశించామని చెప్పారు. కొత్తగా నియామకం అయిన వైద్యులు గరిష్టంగా వారం రోజులు లోగా ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తప్పక చేరాలని ఆదేశించామని చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక ఫామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇద్దరు చొప్పున వైద్యులను నియమించడం జరిగిందని, అంతేకాక అందరి వైద్యులను నియమించిన ప్రదేశాలలో నివాసం వుండాలని ఆదేశించడం జరిగిందని చెప్పారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల మైదాన, గిరిజన ప్రాంతాలలో సక్రమంగా ప్రజలకు వైద్యం అందేటట్లు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన వివరించారు.

ఉన్నత విద్యా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా జస్టిస్ వెంకటరమణ

అమరావతి: ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్‌గా జస్టిస్ ఎం.వెంకటరమణను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఈ పదవిలో మూడేళ్లు కొనసాగుతారు.

ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితి పెంచాలి

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు నిరుద్యోగుల వయో పరిమితిని 45 ఏళ్లకు పెంచాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం కోరారు. ప్రస్తుతం వయోపరిమితి 42 ఏళ్లుగా ఉండని, పొరుగు రాష్ట్రం తెలంగాణలో 45 ఏళ్లు చేశారని గుర్తుచేశారు. వయోపరిమితి పెంచకపోవడంతో నిరుద్యోగులు నష్టపోతున్నారని వెల్లడించారు.

విశాఖ నగరం.. వేలాది మంది పోలీసులతో బందోబస్తు

విశాఖపట్నం: ప్రధాని నరేంద్రమోదీ రెండు రోజుల పర్యటన కోసం విశాఖ నగరంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. వేలాది మంది పోలీసులతో బందోబస్తు కల్పించారు. శుక్రవారం సాయంత్రం భాజపా చేపట్టనున్న శోభాయాత్ర ర్యాలీలో ప్రధాని పాల్గొననున్నారు. 'ఐఎన్ఎస్ డేగా విమానాశ్రయం నుంచి మొత్తం 3 కిలోమీటర్ల మేర ఇరువైపులా ప్రజలకు అభివాదం చేస్తూ తూర్పు నౌకాదళ స్థావరంలోని ఐఎన్ఎస్ చోళా వరకు ర్యాలీ జరగనుంది. రాత్రి 8గంటల తర్వాత భాజపా నేతలతో, అనంతరం జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తోనూ ప్రధాని వేర్వేరుగా భేటీ కానున్నారు. శనివారం ఉదయం ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో రూ.15,233 కోట్ల విలువైన 9 ప్రాజెక్టుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను ప్రధాని మోదీ చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌తో పాటు ముఖ్యమంత్రి జగన్ హాజరు కానున్నారు.

ప్రధాని పాల్గొనే బహిరంగ సభ వేదికపైకి 8మందికే అనుమతి లభించింది. ప్రధాని వేదికపై గవర్నర్, సీఎం, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, ఎమ్మెల్సీ మాధవ్, వాకాటి, జీవీఎల్ నరసింహారావు, సీఎం రమేశ్, విశాఖ ఎంపీకి అనుమతి లభించింది. ఈ సమావేశంలో మాట్లాడేందుకు సీఎం జగన్‌కు 7 నిమిషాల సమయం ఇచ్చారు. విశాఖ సభలో ప్రధాని మోదీ దాదాపు 40 నిమిషాలు ప్రసంగించనున్నారు. బహిరంగ సభకు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ అధ్యక్షత వహించనున్నారు.

రాజధాని పరిధిలోని 17 గ్రామాల్లోనూ గ్రామసభలు పెట్టండి: హైకోర్టు

అమరావతి: రాజధాని అమరావతిలో స్థానికేతరులకు ఇళ్ల స్థలాల పంపిణీపై గ్రామసభలు నిర్వహించకుండానే అభ్యంతర ప్రతాలు అడుగుతున్నారని రైతులు వేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది. దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం.. మిగిలిన 17 గ్రామాలకు సంబంధించి రెండ్రోజుల్లో గ్రామసభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

రాజధాని అమరావతికి రైతులు ఇచ్చిన భూముల్లో.. రాజధానేతర ప్రాంత ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సీఆర్‌డీఏ సవరణ చట్టం (యాక్ట్ 13) తీసుకొచ్చింది. రెసిడెన్షియల్ జోన్-5లో అందుకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్‌లో సవరణలు తీసుకొచ్చేందుకు గెజెట్ ప్రకటన విడుదల చేసింది. ఈ నేపథ్యంలో ప్రజల నుంచి అభ్యంతరాల స్వీకరణకు ఆయా గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు ప్రకటన జారీ చేశారు. ఆ ప్రకటనలను నవాలు చేస్తూ నిన్న మండడం, లింగాయపాలెం గ్రామస్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.రమేశ్.. ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని సీఆర్‌డీఏ కమిషనర్, పంచాయతీల ప్రత్యేక అధికారులను ఆదేశించారు.

ఇవాళ విచారణ సందర్భంగా.. సీఆర్‌డీఏ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం పాటించలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ముందుగా రాజధాని ప్రాంతంలో ఉన్న పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన తర్వాతే మిగిలిన అంశాలు చూడాలని రైతుల తరఫు న్యాయవాది తెలిపారు. గ్రామసభలు నిర్వహించకుండా అభ్యంతర పత్రాలు అడుగుతున్నారని, వ్యక్తిగతంగా నోటీసులు జారీ చేస్తున్నారని ధర్మాసనానికి తెలిపారు. దీనిపై స్పందించిన ధర్మాసనం.. కచ్చితంగా రెండ్రోజుల్లో 17 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

నవంబరు 14న విశాఖలో కార్తీక మహాదీపోత్సవంపై ఈవో సమీక్ష

తిరుపతి, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నంలో నవంబరు 14న కార్తీక మహాదీపోత్సవం నిర్వహణపై టిటిడి ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి శుక్రవారం జెఈవో శ్రీమతి సదా భార్గవితో కలిసి తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ టిటిడిలోని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి దీపోత్సవాన్ని జయప్రదం చేయాలన్నారు. వాతావరణ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భక్తులకు సౌకర్యవంతంగా ముందస్తుగా పాసులు మంజూరు చేయాలని, సంప్రదాయ దుస్తులే రావాలని తెలియజేయాలని సూచించారు. భక్తులందరికీ కార్యక్రమ బుక్లెట్ అందించి మొదట్లో చక్కగా మార్గదర్శనం చేయాలన్నారు. కార్తీకదీప మహత్యాన్ని స్థూలంగా తెలియజేయాలని కోరారు. ఒక కార్యక్రమానికి మరో కార్యక్రమానికి మధ్య విరామం ఉండకూడదన్నారు. ప్రముఖ విద్వాంసులు శ్రీ చైతన్య (బ్రదర్) అన్నమయ్య సంకీర్తనల ఆలాపన, ఎస్వీ సంగీత కళాశాల ఆధ్వర్యంలో రూపొందించిన నృత్య రూపకాన్ని స్థానిక కళాకారులు ప్రదర్శిస్తారని చెప్పారు. దీపారాధన తరువాత భక్తులందరికీ స్వామివారి దర్శనం కల్పించాలని ఆయన జెఈవోను కోరారు. కార్యక్రమాన్ని అకట్టుకునేలా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమీక్షలో ఎస్వోటీపీ సిఈవో షణ్ముఖ్ కుమార్, చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఎస్ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, దాతలు రాజేష్, కృష్ణప్రసాద్, శ్రీ హెమాంతప్రసాద్, ఎస్వీ వేద వర్సిటీ డైరెక్టర్ శ్రీ రాణిసదాశివమూర్తి, ఎస్వీ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

భారతీయ రైల్వేలు, రైల్వే
www.scr.indianrailways.gov.in
సికింద్రాబాద్ డివిజన్
టెండర్ నోటీస్ నెం. ఎస్సీఆర్-డబ్లిఎం-ఎస్ఎన్టీ-813-ఓటి-22-23
తేదీ : 09.11.2022 కొరకు

సి.నెం.: 01 తరహా: బిల్డింగ్ కాంట్రాక్ట్స్,
ప్రస్తుతం గల విభాగం : సికింద్రాబాద్ డివిజన్ 81 యొక్క డబ్లిఎం ఎస్ఎన్ బ్రాంచ్ లోని 2వంటి 9 ప్రాంతం ఎస్ఐఎంఎ ప్రైవేట్ లిమిటెడ్ ఇంటర్ ఆఫీస్ యొక్క అర్హతలు/అనుభవాన్ని సంబంధించిన పని అవసరాలు/అర్హతలు మరియు బడ్జెటింగ్ అర్హ అనర్హత మరియు ఇతర వివరాలు మరియు ఎస్ఐఎంఎ ప్రైవేట్ లిమిటెడ్ వారి వెబ్ సైట్ www.sim.org.in లో అందుబాటులో ఉన్నాయి. ఆన్లైన్ టెండర్లు మాత్రమే అంగీకరించబడతాయి. ఆఫ్ లైన్ టెండర్లు అంగీకరించబడవు. ఆఫ్ లైన్ టెండర్లు అనర్హతకు గురవుతాయి. ఆఫ్ లైన్ టెండర్ యొక్క కాపీని ఇన్వాయిస్ కాపీతో పాటు సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయానికి పంపించడం జరిగింది

కార్పెంటర్లకు ముద్ర లోన్లకై బ్యాంక్ అధికారులతో కర్రి సమావేశం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ కార్యాలయంలో ఈరోజు డిప్యూటీ జోనల్ మేనేజర్ రావు ఎస్ జేజశ్వరరావును కార్పెంటర్ల ముద్ర లోన్ల విషయంపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్ ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్సిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ కుందుర్తి గురువాచారినమావేశమైనారు. కార్పెంటర్లకు సంబంధించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముద్ర లోన్ తరుణ్ యోజన 10 లక్షలు కిషోర్ యోజన ఐదు లక్షలు రెండు స్కీముల కింద అవకాశం కల్పించవలసిందిగా ప్రత్యేక విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఎంప్లాయిమెంట్ జనరేషన్ వచ్చే విధంగా ప్రభుత్వాల ద్వారా సబ్సిడీ వచ్చే పరిస్థితి పరిశీలించవలసిందిగా వేణు మాధవ్ గురవాచారి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు కుందుర్తి గురవాచారి గారు మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం తాము పనిచేసిన కాలానికి ఇప్పుడు మారిన అధునిక పని తనానికి కొత్త టెక్నాలజీతో వచ్చిన అనేక మిషనరీని కార్పెంటర్స్ యువత అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా కార్పెంటర్ సోదరులకు విజ్ఞప్తి చేశారు

ప్రభుత్వ రంగ బ్యాంకుల దశ తిరిగింది

ప్రభుత్వ రంగ బ్యాంకులు లాభాల బాట పడుతున్నాయి. ముఖ్యంగా భారతీయ స్టేట్ బ్యాంక్ న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ బ్యాంకులు లాభాల బాట పడుతున్నాయి. ముఖ్యంగా భారతీయ స్టేట్ బ్యాంక్ 2022-23 ఆర్థిక సంవత్సరంలో రెండో త్రైమాసికంలో రూ.13,264.52 కోట్లు నికర లాభాన్ని ఆర్జించింది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఈ బ్యాంకుకు రూ.6,547 కోట్లు నికర నష్టం వచ్చిన సంగతి తెలిసిందే. మొత్తం మీద ప్రభుత్వ రంగంలోని 12 బ్యాంకులు ప్రస్తుతం లాభాల బాట పడుతుండటం శుభ పరిణామం.

జాతీయ మీడియా కథనాల ప్రకారం, ప్రభుత్వ రంగ బ్యాంకుల ఆధిపత్యంగల భారతీయ బ్యాంకింగ్ రంగాన్ని బలోపేతం చేయడంలో ప్రభుత్వం వేసిన ముఖ్యమైన మొట్టమొదటి అడుగు 2015 ఏప్రిల్‌లో అసెట్ క్వాలిటీ రివ్యూ (%ూూ=%)ను ప్రారంభించడమని నిపుణులు చెప్తున్నారు. పైకి కనిపించని నిరర్థక ఆస్తులు (%పూూం%)ను గుర్తించడం కోసం ఈ సమీక్షను ప్రారంభించారని, దాని ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని చెప్తున్నారు.

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ నవంబరు 7న ఇచ్చిన ట్వీట్‌లో, నిరర్థక ఆస్తులను తగ్గించడానికి, ప్రభుత్వ రంగ బ్యాంకుల స్తోమతను బలోపేతం చేయడానికి ప్రభుత్వం నిరంతరం చేస్తున్న కృషి వల్ల ఇప్పుడు సత్ఫలితాలు కనిపిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ రంగంలో 12 బ్యాంకులు ఉన్నాయని, ఇవన్నీ 2022-23 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రూ.25,685 కోట్లు నికర లాభాలను ప్రకటించాయని తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ సంవత్సరంలో ఈ బ్యాంకులు మొత్తం రూ.40,991 కోట్లు నికర లాభాలను ప్రకటించాయని వివరించారు. ఇయర్ ఆన్ ఇయర్ లాభాలు రెండో త్రైమాసికంలో 50 శాతం, మొదటి అర్ధ సంవత్సరంలో 31.6 శాతం వృద్ధి చెందాయన్నారు.

ఈ కాలంలో ఎన్‌పీఏ నికర లాభం 75 శాతం పెరిగింది. అదేవిధంగా కెనరా బ్యాంక్ నికర లాభం 89 శాతం (రూ.2,525 కోట్లు) పెరిగింది. యూకో బ్యాంకు నికర లాభం రూ.504 కోట్లు అంటే 145 శాతం పెరిగింది. బ్యాంక్ ఆఫ్ బరోడా నికర లాభం 58.7 శాతం పెరిగింది, అంటే రూ.3,312.42 కోట్లు ఆర్జించింది. రూ.1,225 కోట్ల నికర లాభంతో ఇండియన్ బ్యాంకు 12 శాతం వృద్ధిని చూపించింది.

చైనాను వీడని కరోనా మహమ్మారి... చైనీయులకు దెబ్బ మీద దెబ్బ

న్యూఢిల్లీ: కరోనా మహమ్మారి పుట్టిన చైనాను ఆ మహమ్మారి ఇంకా పీడిస్తూనే ఉంది. వ్యాక్సిన్లు వచ్చినా తన రూపాన్ని మార్చుకుని దశలవారీగా చైనాపైకి దండయాత్ర చేస్తూనే ఉంది. దీంతో చైనీయులు కరోనా దెబ్బకు విలవిల్లాడుతున్నారు. మరోవైపు జీరో వైరస్ కట్టడి పేరుతో చైనా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ప్రజలను ఇంకా ఇబ్బందులు పెడుతున్నాయని తెలుస్తోంది.జాగా చైనా రాజధాని నగరం బీజింగ్ జెంగొ నగరాల్లో భారీగా కోవిడ్ కొత్త కేసులు బయటపడటం కలకలం రేపుతోంది. ఒక్క శుక్రవారమే 10535 మందికి వైరస్ సోకింది. ఏప్రిల్ 29 తర్వాత భారీ స్థాయిలో కేసులు వెలుగుచూడటం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

జెంగొలో ఒక్కరోజులోనే కొత్త కేసులు రెట్టింపు అవ్వడం కోవిడ్ తీవ్రతకు నిదర్శనం. కోవిడ్ విజృంభణతో అక్కడి అతిపెద్ద యాపిల్ అసెంబుల్ కేంద్రాన్ని మూసివేశారు. దీంతో చైనాలో యాపిల్ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఇక చాంగ్కింగ్ నగరంలో కొద్ది రోజులుగా వందల సంఖ్యలోనే కోవిడ్ కేసులు వెలుగు చూస్తున్నాయి. మిగతా ప్రాంతాలతో పోలిస్తే.. చైనా రాజధాని బీజింగ్ నగరంలో కేసులు తక్కువగానే ఉన్నాయి. అయినా సరే ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమైన కార్యక్రమాలను అధికారులు వాయిదా వేశారు. జెంగొ చాంగ్కింగ్ నగరాల్లో దాదాపు 50 లక్షల మంది లాక్డౌన్లో ఉండటం గమనార్హం.కాగా ప్రస్తుతం చైనాలోని పెద్ద నగరాల్లో ఒకటైన గాంగొ నగరం కరోనా వైరస్ కేంద్రంగా మారింది. అక్కడ కొద్దిరోజులుగా రోజుకు రెండు వేలకు పైగా కొత్త కేసులు బయటపడుతున్నాయి. మరోవైపు జనాభా అధికంగా ఉన్న హైఝు నగరంలో కరోనా కేసులు పెరుగుతుండడంతో అక్కడ కఠిన లాక్డౌన్ విధించారు. నిత్యావసరాల కొనుగోలుకు ఇంట్లో ఒక్కరు మినహా ఎవరూ బయటకు రాకూడదని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇక బీజింగ్ జెంగొ చాంగ్కింగ్ నగరాల్లో కఠిన ఆంక్షలు విధించారు.

కొద్ది నెలల క్రితం షాంఘై నగరంలో విధించిన లాక్డౌన్ ఆంక్షలతో ప్రజలు తీవ్రంగా ఇక్కట్లు పడ్డారు. దానికి సంబంధించిన వీడియోలు ఆన్లైన్లో చక్కర్లు కొట్టిన సంగతి తెలిసిందే.

స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయవద్దని మోదీకి ప్రభుత్వరంగ కార్మికుల విజ్ఞప్తి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 589 రోజుల నుండి జివియంసి గాంధీ విగ్రహం వద్ద స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శాంతియుత నిరసనలు జరుగుతున్నాయి. విశాఖపట్నం మోడీ గారు వచ్చిన సందర్భంలో ప్రధానమంత్రిగారు ప్రకటన చేయాలని స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయవద్దని కార్మికులు, ప్రజలు, ప్రభుత్వరంగ ఉద్యోగులు కోరుతున్నారు. అయితే పోలీసులు శాంతియుత ఆందోళన తిరస్కరించి బలవంతంగా జెఎసి ఛైర్మన్ ఎం.జగ్గునాయుడును అరెస్టు చేసారు. సిబటియు జిల్లా ఆఫీస్ చుట్టూ పోలీస్‌లు అరెస్టులు చేయడానికి తిరుగుతున్నారు. ప్రభుత్వం యొక్క ఈ చర్యని జెఎసి తీవ్రంగా ఖండిస్తున్నది.

ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద అనేక నిరసన కార్యక్రమాలు జరుగుతాయి. ఢిల్లీలో రాష్ట్రపతి, ప్రధాన మంత్రి , కేంద్రమంత్రులు, అధికార్లు వుంటారు. అక్కడ ఎటువంటి అభ్యంతరాలు లేవు. స్వేచ్ఛగా నిరసన తెలియజేసుకోవచ్చు. గానీ మన విశాఖపట్నంకి ప్రధాన మంత్రిగారు వస్తున్నారని ప్రజాస్వామ్య హక్కులను జగన్‌మోహన్‌రెడ్డి కాలరాసి నిర్బందాన్ని ప్రయోగిస్తున్నారు. ఈ చర్య అత్యంత దుర్మార్గం.

రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి సమస్యను పరిష్కరించవలసినదిపోయి నిర్బందాన్ని ప్రయోగిస్తున్నది. ఈ రోజు అన్ని ప్రభుత్వరంగ పరిశ్రమల వద్ద కార్మికులు స్టీల్ కార్మికుల పోరాటానికి మద్దతుగా నిలబడి ఆందోళన చేసారు. రేపు కూడా విశాఖపట్నం అంతటకూడా కార్మికులు నిరసన కార్యక్రమాలు చేస్తారు. ఇప్పటికైనా మోడీ గారు ప్రకటన చేయాలని కోరుతున్నాం.

మోడీ గారు తమ యొక్క రాజకీయ ప్రయోజనాల కోసం జనసేన నాయకుడు పవన్‌కళ్యాణ్ పిలిపించుకొని మాట్లాడుకుంటున్నారు. ఇది ఎన్నికల పర్యటన తప్ప విశాఖపట్నం ప్రజల ప్రయోజనం కాదు. మోడీ గారి పర్యటన జగన్‌మోహన్‌రెడ్డిగారికి అయోనం మిగులుతుంది తప్ప ప్రయోజనం లేదు. ఇప్పటికైన జగన్‌మోహన్‌రెడ్డి గారు ఆలోచన చేసి ప్రజల పక్షాన, కార్మికుల పక్షాన నిలబడాలని స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తున్నాం.

జగనన్న ఇళ్లపై ప్రజలకు నిజా నిజాలు చెబుతాం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జగనన్న కాలనీలో జరుగుతున్న మోసాలు, అవకతవకలు తదితర వాటిపై సోషల్ ఆడిట్ నిర్వహించి ప్రజలకు నిజా నిజాలు తెలియజేస్తామని జనసేన పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం పార్వతీపురం జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా నాయకులు చందక అనిల్ కుమార్, వంగల దాలి నాయుడు, బంటు శిరీస్, రాజాన రాంబాబు, మండల శరత్ కుమార్, మానే పల్లి ప్రవీణ్ తదితరులు విలేకరులతో మాట్లాడుతూ జనసేన పార్టీ వ్యవస్థాపకులు, జనాసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జగనన్న ఇల్లు పేదలందరికీ కన్నీళ్లు అనే నినాదంతో ఈనెల 12, 13, 14 తేదీల్లో జగనన్న కాలనీలలో సోషల్ ఆడిట్ తనిఖీలు నిర్వహించి, ఆయా కాలనీలో జరిగిన, జరుగుతున్న మోసాలు, అవకతవకలు, సమస్యలు, మౌలిక వసతుల లేమి తదితరులు వాటిపై ఆరా తీసి ప్రజలకు నిజానిజాలు చెబుతామన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని ఆయా నియోజకవర్గ పరిధిలో అన్ని గృహ నిర్మాణాలు పథకాలు అనగా జగనన్న కాలనీలు, టిడ్కో ఇళ్ల సముదాయాలు తదితరవాటిని తనిఖీ నిర్వహించి ఒక్కొక్క కాలనీకి ఎన్ని ఇల్లు మంజూరయ్యాయి, ఇప్పటి వరకు ఎంత మంది లబ్ధిదారులకు, ఏదేతల వారీగా ప్రభుత్వం ఎన్ని ఇల్లు, నిధులు మంజూరు చేసింది...? ఇల్లు నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయి.అనేవి పరిశీలిస్తామన్నారు. పేదలు ఇళ్లకు ఇసుక సరఫరా ఏ విధంగా ఉంది. మౌలికవసతుల పరిస్థితి ఏంటి...? ప్రభుత్వం ఇచ్చే రూ. 1. 80 లక్షల కాకుండా ఎంత మొత్తం లబ్ధిదారుల చేతి సొమ్ము ఎంత పడుతుంది అనేదానిపై ఆరా తీసి ప్రజలకు తెలియజేస్తామన్నారు. అలాగే జగనన్న కాలనీలకు సేకరించిన భూములకు ఎంత ధర చెల్లించారు. ఆ భూములు చదును చేసేందుకు ఎంత ఖర్చు చేశారు. ప్రస్తుతం వాటి పరిస్థితి ఏంటి, కాలనీలో మౌలిక సదుపాయాల పరిస్థితి ఏంటి, అనేవిపరిశీలించి, ప్రతి అంశాన్ని ఫోటోలు వీడియో రూపంలో సేకరించి ప్రజలకు తెలియజేస్తామన్నారు. జనసేన పార్టీ నిర్వహించే ఈ సోషల్ ఆడిట్లో.. జగనన్న చేసిన మోసాలు ప్రజలకు వివారిస్తామన్నారు.

అమరావతి భూముల కొనుగోలు వ్యవహారంపై సుప్రీంలో ఏం జరిగింది ?

అమరావతి భూముల కొనుగోలు వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ బుధవారానికి వాయిదా పడింది. గత ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను తదనంతర ప్రభుత్వాలు సమీక్షించవచ్చా? లేదా? అన్న అంశం చాలా పెద్దదని సుప్రీం తెలిపింది. దీనిపైన పూర్తి స్థాయిలో విచారణ జరగాలని... అందుకే విచారణను వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. ఏపీ ప్రభుత్వం తరపున కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మనుసింఘ్వీ వాదనలు వినిపించారు. అమరావతిలో అక్రమ భూములపై సీబీఐ చేత విచారణ జరపాలని ఏపీ ప్రభుత్వం కోరుకుంటోందని అభిషేక్ సింఘ్వీ ధర్మాసనానికి తెలియజేశారు. సిట్ ఏర్పాటు చేయడాన్ని పిటిషనర్లు వ్యతిరేకిస్తున్నారన్నారు. సీబీఐ చేతనే విచారణ కోరుతున్న ప్రభుత్వానికి దురుద్దేశాలు ఆపాదించడం సబబు కాదన్నారు. కాగా... సిట్‌కు ఇచ్చిన టర్మ్ ఆఫ్ రిఫరెన్స్(నియమ నిబంధనలు) చూస్తే ఇది ఖచ్చితంగా రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగమేనని ప్రతివాదుల తరపు న్యాయవాదులు వాదించారు.

అమరావతిలో అక్రమంగా భూముల కొనుగోలు జరిగిందంటూ ప్రత్యేక విచారణ బృందాన్ని(సిట్)ను ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఏపీ ప్రభుత్వ నిర్ణయాన్ని టీడీపీ నేత వర్ల రామయ్య హైకోర్టులో సవాలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించి సిట్ పై హైకోర్టు స్టే విధించింది. హైకోర్టు తీర్పును సుప్రీంలో ఏపీ ప్రభుత్వం సవాలు చేసింది. న్యాయమూర్తులు ఎంఆర్ షా, ఎం.ఎం. సుందరేశ్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది.

స్టార్ లైఫ్ గ్లోబల్ (హైద్రాబాద్), విశాఖ సంస్కృతి మాస పత్రిక ఆధ్వర్యంలో.. ఆహ్వానం

ప్రముఖ పర్సనాలిటీ డెవలప్ మెంట్ ట్రైనర్
శ్రీ దాసరి వీరా రెడ్డి గారు రచించిన
వ్యక్తిత్వ వికాస పుస్తకాల
ఆవిష్కరణ - మహోత్సవం
& ఆధ్యాత్మిక ప్రసంగం

నవంబర్ 13 - 2022 ఉదయం 10 గం - 1 గం వరకు
వేదిక :పౌర గ్రంధాలయం,ద్వారకా నగర్ ,
విశాఖపట్నం

ముఖ్య అతిథి:
శ్రీ మతుకుమిల్లి శ్రీ భరత్ గారు
ప్రెసిడెంట్,గీతం యూనివర్సిటీ
(మార్చుకోవడమే.. మార్గం.. పుస్తక ఆవిష్కర్త)

గౌరవ అతిథులు :
మీ జీవితం.. మీ చేతుల్లో.. పుస్తక ఆవిష్కర్త:
శ్రీ బ్రహ్మ కుమారీ రామేశ్వరి గారు
ఆధ్యాత్మిక శిక్షకురాలు
శ్రీ బ్రహ్మ కుమారీ విమల గారు
ఆధ్యాత్మిక శిక్షకురాలు
శ్రీ శిరేల సన్యాసి రావు గారు
ఎడిటర్,విశాఖ సంస్కృతి మాస పత్రిక
శ్రీ మేడా మస్తాన్ రెడ్డి గారు
కార్యదర్శి, క్రియేటివ్ కామెడీ క్లబ్

" చికాగో మత సమ్మేళనం కోసం..
వివేకానంద గురించి రాసిన లేఖలో
వివేకానంద గురించి మాట్లాడుతూ..
సమ్మేళనంలో ప్రసంగించేందుకు
అతని అర్హతను ప్రశ్నించడం అంటే..
సూర్యుడు వెలుగునివ్వడానికి
అర్హతేమిటని ప్రశ్నించడమే.. "
- డా. జె. వైట్

భక్తి,జ్ఞానం,వివేకం అణువు అణువున
నింపుకున్న ఆత్మబంధువులు
అందరికీ.. ఆధ్యాత్మిక అభిరుచి
కలిగిన ఆత్మీయ అతిథులు
అందరికీ స్వాగతం

అందరూ ఆహ్వానితులే..

www.starlifeglobal.com For Details Cont: 9603265906

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.